కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక : 09 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఏప్రిల్ 22, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

### - ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):**తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపం చుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్క రణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచు కొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలు న్నాయని, ఒసాకా బేలో

వివరాలు 2లో

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన నేతలు
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉద యం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమ వారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన

వివరాలు 2లో



## తెలంగాణలో రోహిత్ వేముల చట్టం

### - రేవంత్‌కు రాహుల్ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. ఇప్పటికే కర్నాటకసిఎం సిద్దరమాయ్యకు కూడా ఇదే తరహాలో రాహుల్ లేఖ రాశారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే

వివరాలు 2లో

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట



### - ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్,21(తెలుగు - వెలుగు):** మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెం బర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో



## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):**తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు

వివరాలు 2లో

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం...

- గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి
- మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం భట్టి



**ఖమ్మం,21(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా

వివరాలు 2లో

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

- కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా: ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**ఖమ్మం,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):** తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నా రు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యక ర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు.

వివరాలు 2లో

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

### - 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి




**హైదరాబాద్,21(తెలుగు - వెలుగు):** తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

వివరాలు 2లో

## మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

- ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):** నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావే శంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కెసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ-చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో

వివరాలు 2లో



## రెవెన్యూ అధికారులపై పొంగులేటి ఆగ్రహం

**నల్గొండ,21(తెలుగు - వెలుగు):** రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నల్గొండ జిల్లా చందంపేటలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు ఫిర్యాదుతో ఆర్డీవో రమాణారెడ్డి, తహసీల్దార్‌లను మంత్రి ప్రశ్నలు అడగగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

వివరాలు 2లో

## తెలంగాణలో రోహిత్ వేముల చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కళ్లముందు జరిగిన చరిత్రను కేటీ-ఆర్ వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. గాంధీ, నెల్సన్ మండేలా లాగా కేసీఆర్ ఫీల్ అవుతున్నారని విమర్శించారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

## రెవెన్యూ అధికారులపై పొంగులేటి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో రెవెన్యూ డివిజన్‌పై ఏమాత్రం అవగాహన లేకుండా ఎలా ఉన్నారని ఆర్డీవోపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఇకపోతే అంతకుముందు ఇబ్రహింపట్నంలో జరిగిన సదస్సులో మంత్రిపాల్గొన్నారు. రైతుల సమస్యకు భూభారతి తీసుకుని వచ్చామని అన్నారు. ధరణితో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటికి ఇందులో చెక్ పెట్టామని అన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం

### - భర్తను కరెంట్ షాక్‌తో చంపిన భార్య

**హైదరాబాద్,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):** హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. భర్తతో విసిగిపోయిన భార్య కరెంట్ షాక్ ఇచ్చి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని పూడ్చి పెట్టింది. నేరం నుంచి తప్పించు కునేందుకు ప్లాన్ చేసింది. కానీ, బంధువులు అనుమానంతో వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. కొన్నాళ్లుగా విడిగా ఉంటున్నారు. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను లేకుండా చేయాలని నిర్ణయిం చుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది. ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపే శారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## మూడ్రోజులు మద్యం షాపుల మూసివేత

**హైదరాబాద్,ఏప్రిల్21(తెలుగు - వెలుగు):**నగరంలోని మందుబాబుల కు ఇది షాకింగ్ న్యూస్. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకూ మద్యం అమ్మకాలు బంద్‌అయ్యాయి. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు-, క్లబ్‌లు మూసి వేయాలని పోలీసులు అదేశాలు జారీ చేశారు. తిరిగి బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న మద్యం అమ్మకాలు.. శుక్రవారం ఆగిపోనున్నాయి. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ కారణం మళ్లీ అన్ని మద్యం షాపులు బంద్ అవుతాయి.




## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్య మంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు- ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమై న భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ-, బయో -టె-క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు- ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ-'ని నిర్మిస్తున్నా మని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుం దన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు- ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహ నాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు- వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు- నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ- రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరిం చాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీ నాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయ నే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆ యన వినయం, సేవాతత్పరతకు చిహ్న ంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్‌తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం...

(మొదటి పేజీ తరువాయి)

జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటు-ంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు- రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటు-ంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలని అన్నారు.

## మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నా యని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరే టర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరు స్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ- పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకో వద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు- పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)




వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా సు।షషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 22 ఏప్రిల్ 2025



## ఎన్‌హెచ్‌ఆర్ నేషనల్ జాయింట్ సెక్రెటరీగా ధర్మారెడ్డి నియామకం



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్, యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శిగా నల్లమిల్లి ధర్మారెడ్డి నియ మితులయ్యారు. రైజింగ్ హాండ్స్ ఫర్ హోప్ సేవా సంస్థ అధ్యక్షునిగా ధర్మారెడ్డి 12 ఏళ్లగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సోమవారం ఈ సందర్భంగా ఆది రెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు జ్యోతి శేఖర్ రెడ్డి నియామక పత్రం అందజేసినట్లు చెప్పారు. జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ధర్మారెడ్డి కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,మాజీ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి,ఇంకా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా ఎస్. స్వాతి రెడ్డి

- ఆదిలాబాద్‌కు బదిలీ అయిన సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి
- జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మికి వీడ్కోలు పలికిన కంచి లీగల్ అసోసియేట్ అడ్వకేట్ కంచి రాజగోపాల్





**షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా సేవలు అందిస్తున్న సీఎం రాజలక్ష్మి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సిద్దిపేట నుండి సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ స్వాతి రెడ్డి బదిలీపై వచ్చారు. జడ్జ్ రాజ్యలక్ష్మి ఆదిలాబాద్ కు బదిలీ అయినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి కి కంచి లీగల్ అసోసియేట్ ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ తదితర జూనియర్ అడ్వకేట్స్ వీడుకోలు పలికారు. పూల బొకేతో ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు లక్ష్మణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం... కూకట్పల్లి సీఐ రాజేష్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరమని కూకట్పల్లి సీఐ రాజేష్ పేర్కొన్నారు. సోమవారం ఓమ్ని హాస్పిటల్స్ అధ్వర్యంలో ఆస్పత్రి వద్ద చలివేంద్ర కేంద్రము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుకట్పల్లి సీఐ రాజేష్ పాల్గొని చలివేంద్ర కేంద్రని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఓమ్ని హాస్పిటల్ సి ఓ ఓ డాక్టర్ వారిస్, ఎస్సై రామకృష్ణ, జిఎం శ్రీనివాస్, హెచ్ ఆర్ విజయ్ , అసిఫ్ ఖాన్, కృష్ణ రెడ్డి, అశోక్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీవో డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్‌కు అభినందనల వెలువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** టి జి ఓ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ డైరెక్టర్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భముగా టీజీవోస్ హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులు ఎం బి.కృష్ణ యాదవ్ అద్వర్యంలో సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కల్చరల్ కార్యదర్శి కోటాజీ, అసోసి యేట్ అధ్యక్షులు జీ. ఆశన్న, కోశాధికారి ఎం, వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సునీతా జోషి, శ్రీరామ్, డాక్టర్ విద్యాసాగర్, కల్చరల్ కార్యదర్శి డాక్టర్ కె. రమేష్ ఉన్నారు.



## తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

- రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి



**మహబూబాబాద్ జిల్లా :** బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లబ్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్ష ,మండల సంరచన ప్రభారీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ తివారి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గజ్జల ప్రేమిందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా సంరచన ప్రభారీ ,శ్రీ సీతారాం నాయక్ ఎక్స్ ఎంపీ పాల్గొన్నారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ తివారి మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వస్తుంది ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు అని అన్నారు. కార్యకర్తలు అందరూ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం పై పోరాటం చేస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పథకాలను కూడా గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తీసుకొని వెళ్లాలని సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అవినీతితో కూడిన పరిపాలన సాగించారు. టిఆర్ఎస్ పార్టీ కూడా కుటుంబ రాజకీయాలతో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా దోచుకుంది.కాంగ్రెస్ పార్టీ కూడా అమలుకాన్ని హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకోవాలని ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలని ఆలోచన లేదు అన్నారు.మహబూబాబాద్ జిల్లా సంరచన ప్రబారి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాలో బిజెపి పార్టీని ప్రజలందరూ కూడా ఎంతో విశ్వాసంతో నమ్మకంతో ఆదరిస్తున్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ బి ఆర్ స్ పార్టీలకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది సీట్లు ఇచ్చి టిఆర్ఎస్ కు ఒక సీటు కూడా ఇవ్వలేదు కాబట్టి మహబూబాబాద్ జిల్లాలో కూడా బీజేపీ పార్టీని గ్రామ గ్రామాన బిజెపి బూతు కమిటీలను విస్తరిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు.

## మా మండల అభివృద్ధికి 50 ఎకరాలు కేటాయించండి

- రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మార్వోకు వినతిపత్రం





**గుమ్మడిదల:** గుమ్మడిదల మండల అభివృద్ధి కోసం 50 ఎకరాల స్థలాన్ని కేటాయించాల్సిందిగా మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు లక్ష్యంగా ఈ వినతి చేశామని తెలిపారు.సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 109లో రైతులకు అసైన్డ్ భూములుగా ఉన్న 150 ఎకరాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించింది. ఈ భూమిలో నుంచి 50 ఎకరాలను మండల ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యక్రమాలకు కేటాయించాలని గుమ్మడిదల మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతో కలిసి రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల తహసిల్దార్ పరమేశం కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పంటలను సురక్షితంగా నిల్వ ఉంచేందుకు గోడౌన్ల అవసరం ఉంది అని పేర్కొన్నారు. గోడౌన్లు లేకపోవడం వల్ల పంట నష్టం జరుగుతోందని, ప్రభుత్వ సహకారంతో ఈ సమస్యకు పరిష్కారం చూపవచ్చని వివరించారు. మండలంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జూనియర్ కళాశాల అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులు పొరుగుపట్టణాలకు వెళ్లాల్సిన అవసరం తలెత్తుతుందని, ఇది వారికి భారంగా మారుతోందని అన్నారు.యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు క్రీడా మైదానం అవసరమని చెప్పారు. అలాగే నాణ్యమైన విద్య అందించేందుకు గురుకుల పాఠశాల కూడా ఏర్పాటు చేయాలన్న ఆవశ్యకత ఉందని వివరించారు.ఈ సదుపాయాల కల్పనకు 50 ఎకరాల భూమిని కేటాయించవలసిందిగా తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి జరగాలని, ఇందుకోసం ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన జింక గోపాల్ ముదిరాజ్ తాజాగా తన సొంత గూటి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ కు అత్యంత సమీపంగా ఉండే జింక గోపాల్, పార్టీ లో అభివృద్ధి లేకపోవడం, కార్యకర్తలకు ప్రాధాన్యత లేకపోవడం వంటి కారణాలతో పార్టీకి రాజీనామా చేశారు. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సమక్షంలో జింక గోపాల్ ముదిరాజ్ బిఆర్ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆయనను ఘనంగా ఆహ్వానించారు. స్థానిక రాజకీయాల్లో తనకున్న అనుభవాన్ని బిఆర్ఎస్ అభివృద్ధికి వినియోగిస్తానని గోపాల్ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనేదృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు.బిఆర్ఎస్ నాయకత్వం తనను ఆదరించడం సంతోషకరమని పేర్కొన్న గోపాల్, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు క్యాషాస్ ట్రీట్మెంట్

- తక్షణ సహాయం కింద 24 గంటల్లో రూ.1.5 లక్షల అందజేత
- హిట్ అండ్ రన్లో మృతిచెందిన వ్యక్తి ఫ్యామిలీకి అందజేత
- రూ.2 లక్షలు కొత్త పథకాన్ని ప్రకటించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, న్యూఢిల్లీ:** రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం ప్రత్యేక నిర్ణయం తీసుకుంది. 'క్యాష్ లెస్ ట్రీట్మెంట్ టు రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్' పేరిట కొత్త స్కీమ్ ను ప్రకటించింది. ఈ పథకం ద్వారా ... ప్రమాదం జరిగిన 24 గంటల్లో బాధితుడికి 7 రోజుల చికిత్స ఖర్చు లేదా గరిష్టంగా రూ. 1.5 లక్షలు వెంటనే అందజేస్తారు. అయితే, ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేసిన తర్వాతే ట్రీట్మెంట్ అమౌంట్ ఇవ్వనున్నారు. అలాగే.. హిట్ అండ్ రన్లో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షలు అందజేయనున్నారు. మంగళవారం పలురా ష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర రోడ్డురవాణా. రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశ మయ్యారు. అనంతరం ఆయన ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడుతూ..'రోడ్డు భద్రతకే మా మొదటి ప్రాధాన్యం. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారు. అందులో 30 వేలమంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మృతిచెందారు. మరో బాధాకరమైన విషయం ఏమిటంటే.. మృతుల్లో 66% మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సు గలవారే. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం వల్ల జరిగిన ప్రమాదాల్లో 10 వేల14 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వెహికల్ నడపడం వల్ల జరిగిన ప్రమాదాల్లో దాదాపు 3 వేల మంది మరణించారు" అని నితిన్ గడ్కరీ వివరించారు. రోడ్డు ప్రమాద బా ధితులను దృష్టిలో ఉంచుకుని 'క్యాష్ లెస్ ట్రీట్మెంట్ టు రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్' స్కీమ్ తెచ్చామని నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా పలు రాష్ట్రాల్లో అమలు చేసి సక్సెస్ అయ్యామని.. ఇక దేశవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. దేశంలో 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని వెల్లడించిన ఆయన.. కొరతను తీర్చేందుకు కోసం కొత్త విధానా న్ని రెడీ చేస్తున్నామని చెప్పారు. మన దేశం నాలుగు నెలల క్రితమే ఆటోమొబైల్ రంగంలో జపాను వెనుకకు నెట్టి మూడవస్థానానికి చేరిందని తెలిపారు. స్క్రాపింగ్ కారణంగా ఆటోమొబైల్ రంగం బాగా అభివృద్ధి చెందుతున్నదని గడ్కరీ పేర్కొన్నారు.

## 4 కోట్ల 58 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన







**పటాన్చెరు:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు జంక్షన్, వెలిమల నుండి వెలిమల తాండ, పాటి గ్రామ పరిధిలో నాలుగు కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు. సోమవారం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెల్లాపూర్ మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ రాముల గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి, పార్టీ మాజీ సర్పంచులు లక్ష్మణ్, స్వామి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగా రెడ్డి, హెచ్ఎండిఏ డిఈ రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్‌లో కూకట్పల్లి శ్రీ చైతన్య విజయ ప్రభంజనం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సుదీర్ఘ అనుభవం కలిగి, ఎంతో మంది యువ శాస్త్ర వేత్తలను తయారు చేసి ఆసియా ఖండం లోనే మొదటి స్థానంతో విరాజిల్లుతున్న ఏకైక విద్యా సంస్థ కూకట్పల్లి శ్రీ చైతన్య దేశ, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ సోమవారం రోజు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 48,120,143,463,594,685 ర్యాంకులతో 1000 లోపు 6ఆల్ ఇండియా ర్యాంకులు 1496,1797,2157, 2858,2897, 3080,3151, 3344,3395,3399,3605,3897,3991,4327,4464,4611,4632 ర్యాంకులతో 5000లోపు 23 ఆలిండియా ర్యాంకులు సాధించింది. విద్యార్థి తల్లి దండ్రుల, ఆశలకు రూపం పోసి, వాటిని విజయం వైపు సాధింప చేయటానికి దోహద పడిన మా చిన్నారి విద్యార్థులకు, మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికిదజోన్ తరుపున అభినందనలు తెలియజేశారు.ఇప్పటివరకు 300 పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఎక్సమ్ కి క్వాలిఫై ఐనారు. ఇంతటి అద్భుత విజయానికి కారకులైన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, శ్రమించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, సహకరి ంచిన యాజమాన్యానికి, ఇలాంటి విద్యార్థులను అందించిన మార్కెటింగ్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఐఐటి డేస్ కాలర్ కూకట్పల్లి జోన్ డీన్ రవికుమార్ తెలియజేశారు.



## గుండెపోటుతో మరణించిన చిన్ననాటి మిత్రుడు గుర్రాల నరేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం

- చేసిన పూర్వ విద్యార్థులు, (మహిళ) స్నేహితురాలు
- స్నేహితులంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరికి చాటి చెబుతున్న జిన్నారం పదవ తరగతి విద్యార్థులు 2003/2004 బ్యాచ్...



**జిన్నారం:** మండల కేంద్రమైన జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన గుర్రాల నరేష్ యాదవ్ 11-4-2025 నాడు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన సందర్భంగా, 2003-2004 జడ్.పి.హెచ్.ఎస్ జిన్నారంలో పదవ తరగతి చదివిన తోటి విద్యార్థి మిత్రులు గుర్రాల నరేష్ యాదవ్ నివాసానికి విచ్చేసి ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది...మిత్రులు మాట్లాడుతూ నరేష్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతు న్నామని అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ అదేవిధంగా పదవ తరగతి చదివిన 20 సంవత్సరాలు అవుతున్న తోటి మిత్రులు, మహిళ స్నేహితురాలు, మరియు తోచిన సహాయం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం ఇచ్చి ఆ కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నరేష్ భార్య సుమలత, కూతుళ్లు ఐశ్వర్య, నందిని, కుమారుడు భాను ప్రసాద్, కుటుంబ సభ్యులు అదేవిధంగా తోటి జడ్.పి.హెచ్.ఎస్ జిన్నారం ఎస్-ఎస్ సి 2003-2004 బ్యాచ్ మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ అధికారులకు వినతి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో గత కొంతకాలంగా అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ సోమవారం కూకట్పల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అదేవిధంగా కూకట్పల్లి సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అధికారులకు వినతి అందిస్తూ విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నిత్యం లక్షల లీటర్లను తోడేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బస్తీలో నీటి ఎద్దడి తలెత్తడంతో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ ఏకతాటిపైకి వచ్చి వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ గతంలో నిరసనలు సైతం చేపట్టారని గుర్తు చేశారు. ప్లాంట్ల నిర్వాహకులకు కనీసం కనువిప్పు సైతం కాకపోవడంతో సోమవారం వివిధ విభాగాల అధికారులకు పెద్ద ఎత్తున బస్తివాసులందరూ తరలి వెళ్లి చంద్రారెడ్డి సమక్షంలో వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ వినతి పత్రాలు అందించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులు సంక్షేమ సంఘం ఆలయ కమిటీ సంఘం ఇతర నేతలు బస్తి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి సేవలు శ్లాఘనీయం

- షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది ఎం.ఎ కరీం
- బికె ఛాంబర్స్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి రాజ్యలక్ష్మికి న్యాయవాదుల సన్మానం





**షాద్ నగర్ :**న్యాయరంగంలో షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి సేవలు శ్లాఘనీయమని షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది ఎం.ఎ కరీం కొనియాడారు. సోమవారం షాద్ నగర్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజలక్ష్మి అదిలాబాద్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెను బికే ఛాంబర్స్ ఆధ్వర్యంలో బి కే ఛాంబర్స్ కు చెందిన ప్రముఖ న్యాయవాదులు ఎంఏ కరీం, మోముల బసప్ప, న్యాయవాదులు బి అరుణ్ కుమార్ రిసెప్షనిస్ట్ లావణ్య తదితరులు న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మిని పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఎంఏ కరీం న్యాయమూర్తికి జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా వీడ్కోలు సమావేశంలో న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి సేవల గురించి కరీం కొనియాడారు. ఎంతో నిజాయితీ నిబద్ధతతో న్యాయ సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని గుర్తు చేశారు. కోర్టులో కేసుల విషయాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించి కేసుల పరిష్కార విషయంలో ఎంతో మంచి పేరు పొందాలని తెలిపారు. కేసుల్లో వేగవంతమైన నాణ్యమైన సేవలు అందించి ఈ ప్రాంతంలో న్యాయమూర్తి ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆమె సేవలను ఈ సందర్భంగా అభినందించారు. బదిలీలు సర్వ సహజమని ఆదిలాబాద్ కు బదిలీ అయిన సందర్భంగా బీకే ఛాంబర్స్ తరపున వారినీ సన్మానిస్తూ శుభాభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కరీం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సబియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్‌గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## పపారాయుడు నగర్‌లో మనియా హెయిర్, బ్యూటీ మేకోవర్ సెలూన్ ప్రారంభం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని పపారాయుడు నగర్ లో మనియా హెయిర్,బ్యూటీ మేకోవర్ సెలూన్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. నిర్వాహకుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అతిధులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాల్గొని సెలూన్ ను ప్రారంభించారు. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిశుభ్రత పాటించి మంచి సేవలు అందించాలని రాజేశ్వరరావు మనియా సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## 27న టిఆర్ఎస్ రజోత్సవ సభకు భారీగా తరలిరండి: బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఈనెల 27న వరంగల్లో జరిగే టిఆర్ఎస్ రజోత్సవ సభకు భారీగా తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు బి.ఆర్.ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజుల ఆదేశాల మేరకు మహిళా నాయకురాలు ప్రీతి ఆధ్వర్యంలో ఎర్రబెల్లి సతీష్ రావు ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్, చాలిస్ మకాన్ లలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. చలో వరంగల్ నినాదంతో ఈ నెల 27న తెలంగాణ బాపు కే.సీ.ఆర్ అధ్యక్షతన జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభకి ప్రజలంతా పెద్ద ఎత్తున తరలి రావాలని, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు.

## న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మికి వీడ్కోలు

- బార్ అసోసియేషన్ ఆఫ్ షాద్ నగర్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు నర్వ
- ఆదిలాబాద్‌కు బదిలీ అయిన సీనియర్ సివిల్ జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మికి ఘనంగా సన్మానం

**షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా సేవలు అందిస్తున్న సీఎం రాజలక్ష్మి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సిద్దిపేట నుండి సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ స్వాతి రెడ్డి బదిలీపై వచ్చారు. జడ్జ్ రాజ్యలక్ష్మి ఆదిలాబాద్ కు బదిలీ సందర్భంగా జడ్జ్ సీఎం రాజ్యలక్ష్మి కి షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ తదితర జూనియర్ అడ్వకేట్స్ ఘనంగా వీడుకోలు పలికారు. పూల బొకేతో ఆమె సేవలను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్,జాయింట్ సెక్రటరీ నర్సింలు ట్రెజరీ లింగం గౌడ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీఎండి రహిమొద్దీన్, లైబ్రరీ సెక్రటరీ బొమ్మగల రమేష్, ఎక్జ్యూటివ్ మెంబెర్స్ పబ్బే శ్రీశైలం, విజయ్ కుమార్ గౌడ్, రూప సింగ్, బేరీ శ్రీనివాసులు, విజయ్ భాస్కర్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..



## ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు అబిద్ మీర్జాని సన్మానించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నివాసం వద్ద నూతనంగా నియమితులైన ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు జనసేన పార్టీ నాయకుడు అబిద్ మీర్జా, జనసేన పార్టీ పోలిట్ బ్యూరో మెంబర్ ఆరాం ఖాన్ లు మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండలి దయాకర్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, ఎన్ .నాగేంద్ర ,వేముల మహేష్ , కలిగినిడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్ , పసుపులేటి ప్రసాద్,అడబాల షణ్ముఖ, గడ్డం వీర ,మండల రమేష్ ,చాంద్ భాష, మారుతి , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్లో చైతన్య విద్యార్థుల ప్రతిభ



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాజమహేంద్రవరం డివిజన్ జోనల్ స్థాయిలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో అనపర్తి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు.వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడంతో పాటు బంగారు పతకాలు కైవసం చేసుకున్నట్టు ప్రిన్సిపాల్ వి ఎన్ రత్నాజీ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఇంచార్జ్ ఎంవిఎల్ నరేష్, ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం సురేష్ అభినందించారు.

## స్నేహితులే సొంత డబ్బులతో అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధిఏప్రిల్ : 21 బంట్వారం:** ఆదర్శనంగా నిలుస్తున్న ఎన్నారం ఫ్రెండ్స్ యూవత,యోగ్న అనాధ ఆశ్రమం లో ఫ్రెండ్స్ టీం సోమవారం రోజు పండ్లను,పంచడం చేశారు. మరియు వాళ్ళతో కొద్దీ సమయం కేటాయించారు, మరియు వాళ్లతో భోజనం చేయడం జరిగింది, వాళ్లతో వివిధ సమస్యలపై చర్చించారు, అనంతరం వాళ్లు మాట్లాడుతూ అనాధ ఆశ్రమంలో మా సొంత నిర్ణయమే తీసుకొని ఏ రాజకీయ నాయకుడు కి ఆశపడకుండా పేద విద్యార్థుల కోసమే మా ముందుకొచ్చి సహాయం చేశాను కావున జిల్లాలో ఉన్న అనాధ పిల్లలు మాకు సమాచారం ఇస్తే వాళ్లకు సహాయం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంజి,సమీర్,మాక్సూద్, దాస్,రవి,మహేబూబ్,అమోస్,రాములు. తదితరులు ఉన్నారు

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

**హనుమకొండ, ఏప్రిల్ 21:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ వరంగల్ నందు హజ్ యాత్రికుల కోసము సోమవారం ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వీరికి ఓరల్ పోలియో వ్యాక్సిన్ , మీనింగ్ కోకల్ వ్యాక్సిన్, సీజనల్ ఇన్ఫ్లూయ వ్యాక్సిన్లు 53 మందికి గాను 47 మందికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ప్రతి ఒక్కరు వ్యాక్సినే షన్ చేయించుకొని వ్యాక్సినేషన్ సర్టిఫికెట్స్ తీసుకోవాలని సూచించారు. వీరితో పాటుగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీన అఫ్రోజు, డాక్టర్ పర్వీన్ ,డాక్టర్ రజా హైదర్, జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు హనీఫ్ సిద్ధికి,డిడిఎం ప్రవీణ్, ఎంపీహెచ్వో రమేష్, విసిసిఎం శిరీష, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ హనుమకొండ ఆఫీసు సిబ్బంది జ్యోతి రెహమాన్, సునీల్ జయంత్ పాల్గొన్నారు.





## రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలి: రాహుల్ గాంధీ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణలో రోహిత్ వేముల చట్టానికి అడుగులు పడనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ అగ్రనేత, విపక్ష నేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. దీనిపై ఎంపీ చామల కిరణ్ స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టంపై త్వరలో సీఎం రేవంత్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మరోవైపు రోహిత్ చట్టం తీసుకురావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా రాహుల్ గాంధీ రెండ్రోజుల క్రితం లేఖ రాశారు. దీనిపై స్పందించిన సీఎం సిద్ధరామయ్య.. తమ రాష్ట్రంలో రోహిత్ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. కులం, మతం ఆధారంగా ఏ విద్యార్థి కుడా వివిక్షకు గురికాకుండా చూసేందుకు ఈ చట్టాన్ని తీసుకొస్తామని స్పష్టం చేశారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**హనుమకొండ, ఏప్రిల్ 21:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అడహాక్ కమిటీ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కలమాల మహేందర్, నరేందర్ , సుబ్బారావు, వినయ్, నరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి రజోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**- గులాబీ దండై కదిలి రావాలి**

**- మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ, ఏప్రిల్ 21 :** ఈనెల 27న జరిగే రజోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, నాయకులు గులాబీ దండై కదలి రావాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. 54వ డివిజన్ డబ్బాలు, పోచమ్మ కుంటలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ మహాసభకు తరలిరావాలని కోరారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశమై... సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..16 నెలల్లో నే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలు కాంగ్రెస్ ఇచ్చిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. డివిజన్ లో ని స్థానిక సమస్యలపై ప్రజల తరఫున ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుదాం అని పిలుపునిచ్చారు.కందికొండ వేణు ,పైడిపాల అశోక్ , కేశోజు వినయ్ , షాతిరి భిక్షపతి , కేశోజు ప్రణయ్ , సీత రమేష్, బజ్జూరి శ్రీను ,షాతిరి సదానందం, పైడిపాల శ్రీను, పెరుగు రవి ,గొడ్డేటి రవి ,జ్యోతి, అరుణ పాల్గొన్నారు.



# చెరువులన్నింటిని కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారు: బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గత 10 సంవత్సరాలు అధికార పార్టీ శాసన సభ్యుడిగా పని చేసిన మాధవరం కృష్ణారావు నిన్నటిదాకా నాలాలు, పూడికతీత అంటూ నియోజవర్గంలో చేసిన రాజకీయాలు చెల్లుబాటు కాకపోవటంతో ఇప్పుడు కొత్తగా ఓటికుండ రాజకీయాలు మొదలుపెట్టాడని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు.కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారనీ ఆరోపించారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయంలో హైదరాబాద్ నగరానికి నీళ్ళ కరువు వచ్చిందని మళ్లీ ఖాళీ బిందెలతో క్యూలో నిల్చోవలసి వస్తుందని మొసలి కన్నీరు కార్చడం మొదలు పెట్టాడని విమర్శించారు. అసలు హైదరాబాద్ కు తాగునీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని మంజీరా నీరు, కృష్ణ నది నీటిని ఫేస్ 1, ఫేస్ టు, ఫేస్ త్రి ద్వారా, ప్రస్తుతం మనం తాగుతున్న గోదావరి నీళ్లు కాంగ్రెస్ హయాంలోనే పైప్ లైన్ ద్వారా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ కు తరలించి నగర ప్రజల దాహార్తిని తీర్చింది అన్నారు. నగర ప్రజలను తగు నీటి కోసం ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు చూడలేదని రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించలేదంటూ ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ మరియు బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిలు ఖండించారు. కృష్ణారావు శవ రాజకీయాలు చేసిన తరహాలో నీటి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు .మోటార్లు సీజ్ చేస్తున్నారని అధికారులను తప్పు తప్పు పట్టడంపై వారు స్పందించారు. ఎవరికి



వారే మోటార్లు పెట్టి నీరు లాగేసుకుంటే చివరి కాలనీలకు ప్రజలకు అపార్ట్మెంట్లో పైనున్న వారికి నీళ్లు ఎలా వస్తాయని అనుకుంటున్నారని వారు ప్రశ్నించారు. కొద్ది మ%శీ%దే నీరు మొత్తం లాగేసుకుంటే మిగిలిన వారి పరిస్థితి ఏంటని వారు ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటుందని ఎవరిని ఇబ్బంది పెట్టాలని చూడదన్నారు.గత టిఆర్ఎస్ హయాంలో 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిని కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారని వారు విమర్శించారు.కృష్ణారావు అతని అనుచరులు కబ్జా చేసిన చెరువుల్లో సున్నం చెరువు బోయిన చెరువు మైసమ్మ చెరువు నల్లచెరువులు ఉన్నాయన్నారు. చెరువులో నాళాలు చెరువు శిఖరం ప్రాంతాలు కబ్జా చేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్న సంస్కృతి టీఆర్ఎస్ దే అని వారు విమర్శించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నీటి వనరులను లేకుండా చేసిన చరిత్ర కృష్ణారావుది ఇలా చెరువులు మాయం కావడంతోనే భూ గర్భ జలాలు అడుగంటి ప్రస్తుత%శీ% నీటి కొరత ఏర్పడిందన్నారు. మరోవైపు అక్రమ కట్టడాల విషయంలోనూ కృష్ణారావు అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.అధికారులు చట్టాన్ని అమలు చేస్తారని అయితే అనుమతులు గురించి అక్రమ కట్టడాలు అతను ఎలా సమర్థిస్తాడని ప్రశ్నించారు. అసలు టిఆర్ఎస్ హయాంలోనే లెక్కకు మిక్కిలి అక్రమ కట్టడాలు పుట్టుకొచ్చాయని వాటికి తాగునీరు డ్రైనేజీ విద్యుత్ సరఫరా చేయడమే ఇప్పుడు తలకు మించిన భారంగా తమకు తయారైందన్నారు. చట్టాన్ని దాటి చేసే ఏ పని అయినా తాము సహించబోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఇప్పటికైనా కృష్ణారావు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని వారు సూచించారు.

# కేజీబీవీ పాఠశాలలో రోటరీ క్లబ్ 100 బెడ్స్ పంపిణీ

**• ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రారంభించారు**

**హనుమకొండ, ఏప్రిల్ 21:** పర్వతగిరి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో రోటరీ క్లబ్ వరంగల్ వారి సౌజన్యంతో విద్యార్థులకు 100 బంక్ బెడ్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని పాఠశాల విద్యార్థినీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్, రోటరీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ఏర్పడ నాటి నుంచి విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా వసతి గృహాలలో విద్యార్థులకు సౌకర్యాలను మెరుగు చేస్తున్నప్పటికీ, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి విద్యార్థుల యొక్క యోగక్షేమాలను చూసుకోవడం గొప్ప శుభపరిమానమని అన్నారు. రోటరీ క్లబ్ వారి సహకారం విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సన్న బియ్యం భోజనం తో పాటు, వారాంతపు మెనూ తో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తూ, విద్యార్థినిలకు డైట్ చార్జీలు పెంచి వారిని అన్ని విధాలుగా చూసుకుంటూ విద్యార్థులలో ఉన్న స్కిల్స్ పెంపొందించడం కోసం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రధమంగా సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో యంగ్ ఇండియా స్కూల్ స్థాపించి గ్రామీణ








పట్టణ విద్యార్థులలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ ను వెలికి తీసేందుకు ఈ పాఠశాలను స్థాపించి ప్రభుత్వ పోలీస్ డిపార్ట్మెంట్ పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ సాధారణ పౌరుల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ తో కూడిన యంగ్ ఇండియా స్కూల్ ను ఈ సంవత్సరం స్థాపించారు అదేవిధంగా ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేయడం కోసం మన నియోజకవర్గంలో ఉప్పరపల్లి క్రాస్ రోడ్ నందు రూ. 200 కోట్లతో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని, పిల్లలు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో రాణించాలని చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. విద్యార్థినీలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీలను సెలవులలో ఇంటికి వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండి సోషల్ మీడియా మాధ్యమాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలకోటి రెడ్డి, రాజా గోపాల్ రావు, రోటరీ క్లబ్ సభ్యులు, ఎంఈఓ లింగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ నజియా సుల్తానా, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం!

**• సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

**• హన్మకొండ కాళోజీ సెంటర్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు నిరసనగా ధర్నా**

**హనుమకొండ, ఏప్రిల్ 21:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికి వదిలేసిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కేంద్రంలోని దుర్మార్గాలనను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కాళోజీ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, రూపాయి విలువ పతనంతో పతనమైన భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు. నిత్యావసరాల ధరల పెంపును అరికట్టకుండా బ్లాక్ మార్కెటింగ్ దారులకు వంత పాడుతున్నారని దుయ్యబట్టారు. హిందువులు, ముస్లింల పేరుతో ప్రజలను విడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లును తీసుకుని వచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను సీబీఐ, ఈడీ వంటి రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం చేస్తున్నదని, మాట వినని ప్రతిపక్ష పార్టీ




నాయకులపై వాటిని ఉసిగొల్పుతున్నారని అన్నారు. అలాగే బీజేపీ యేతర ప్రభుత్వాలపై గవర్నర్ ల వ్యవస్థ తో పెత్తనం చెలాయించాలనే కుట్రను సుప్రీం కోర్టు ఇటీవల తప్పు పట్టిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, అశోక్ స్టాలిన్,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల యెల్లేష్, నాయకులు మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మణ్, ఊటుకూరి రాములు, వేల్పుల సారంగ పాణి,నేదునూరి వెంకటరాజం,మునిగల భిక్షపతి, బత్తిని సదానందం,మాలోతు శంకర్,మంచాల రమాదేవి,పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## నూతన విద్యా సంవత్సరంలోకి ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థుల ప్రవేశం

● ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి





**అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 21:-** పాఠశాల విద్యాశాఖ గౌరవ కమిషనర్, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు శ్రీకారం చుట్టామని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సమీప ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను 6వ తరగతిలోకి ప్రవేశం కల్పించే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు మూడు రోజులు పాటు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి నూతన తరగతిలో కూర్చోబెట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు డ్రాపౌట్స్ కాకుండా చూడడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచడమే లక్ష్యంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పాఠశాలల్లోని 6 నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులను కరతాల ధ్వనుల మధ్య పైస్థాయి నూతన తరగతిలోకి ప్రవేశం కల్పించి కూర్చోబెట్టడం జరిగిందన్నారు. కార్పొరేట్ కు దీటుగా మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రామయ్య, సురేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం



**ఆలూరు ఏప్రిల్ 21:-** అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. సోమవారం ఆలూరులో జిల్లా తెలుగు యువత అధికార ప్రదినిధి, సురేంద్ర నాయుడు వాల్మీకి మృతదేహానికి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, మాజీ జడ్పీటీసీ రాంభీమ్ నాయుడు, నారాయణ రెడ్డి, రఘునాథ్ రెడ్డి మరియు తదితర టీడీపీ జిల్లా నాయకత్వం సురేంద్ర నాయుడు వాల్మీకి మృతికి సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా తిక్కరెడ్డి మాట్లాడుతు వాల్మీకి సురేంద్ర నాయుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని, సురేంద్ర నాయుడు వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రితో కలిపించి, పార్టీ పరంగా ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా ఆదుకొని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తెలిపారు.

## వృద్ధులకు అన్యాయం జరిగితే న్యాయ సేవాధికార సంస్థ సహాయం పొందవచ్చు



**కర్నూలు ఏప్రిల్ 21:-** కన్న పిల్లల చేత నిరాధారణకు గురై వృద్ధాశ్రమాల్లో ఆశ్రమం పొందుతున్న వృద్ధులకు న్యాయపరంగా సలహాలు కావాలంటే న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. సోమవారం కర్నూల్ నందికొట్కూరు రోడ్ లో గల షిరిడి సాయి వృద్ధుల మరియు పిల్లల ఆశ్రమం నందు ఉచిత న్యాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. జడ్జి గారు మాట్లాడుతు వీరికి కావలసిన ఉచిత న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు అని తెలిపారు.వయో వృద్దులకు ప్రభుత్వం తరుపున నెలకు పెన్షన్ రూ.4,000/- ఇవ్వబడుతుందని తెలిపారు . లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15000 ద్వారా ఏమైనా సమస్య లుంటే తమ సంస్థ కు తెలుపగలరు అని తెలిపారు.వయో వృద్ధుల సంక్షేమ పథకాల గురించి వివరించారు. వృద్ధుల సహాయర్థం లాయర్ ల నుండి ఒకరిని మరియు యన్. జి. ఓ. నుండి ఒకరిని సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుండి ఒకరిని నియమించామని తెలిపారు.ఈ సదస్సు లో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఎన్. జి. ఓ,శివరాం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, షిరిడి సాయి వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు బత్తిని శ్రీనివాసులు మరియు వృద్ధులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 21:-** మండల పరిధిలోని గోపవరం గ్రామంలో వున్న వెంకటేశ్వర పశు వైద్య కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ 4 వ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు, ఇంటర్న్ షిప్ లో భాగంగా ఉచిత పశువైద్య శిభిరాన్ని సోమవారం మైదుకూరు మండలంలో వనిపెంట గ్రామంలో నిర్వహించారు. శిబిరంలో మొత్తం 220 పశువులకు చికిత్స చేశారు. ఇందులో గర్భకోశ వ్యాధుల చికిత్స, విత్తులు నొక్కుట, శస్త్ర చికిత్స, చూడి నిర్ధారణ పరీక్షలు, ఎద సూదులు వేశారు. సాధారణ జబ్బులకు వైద్యం చేశారు. జీవాలకు నట్టల నివారణ మందులు తగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఇందిర, డాక్టర్ వాణి అధ్యాపకులు రేవతి, పృద్విధర్ రెడ్డి, సుమిరన్, రాజ దీపిక, అంజలి మరియు పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్, జేవిఓ యశోద, ఏహెచ్ఏ మీరావలి, మీరా కుమారి, లావణ్య, అటెండర్ ట సుబ్బారాయుడు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.




# రైతుల పొగాకు పంటను కొనుగోలు చేయాలి



**పత్తికొండ ఏప్రిల్ 21:-** రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు సాగు చేసిన రైతుల తో కలిసి పత్తికొండ ఆర్డీఓ ఆఫీసులో సూపర్డెంట్ సుదర్శన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా సాహెబ్ మాట్లాడుతూ పొగాకు ను సాగు చేసేందుకు జిపిఐ కంపెనీకి చెందిన ఏజెంట్లు రైతులకు మా కంపెనీకి చెందిన పొగాకు పంట ను సాగు చేసినట్లయితే మంచి దిగుబడి వస్తుందని మంచి దిగుబడి సాధిస్తే 1 క్వింటం పొగాకు 15వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రగల్బాలు పలికారని, వారి మాయమాటలు నమ్మి రైతులు పొగాకు పంట దిగుబడి సాధించాక పంటను కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. జిపిఐ సంస్థ రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటానికి 15 వేల రూపాయలు చొప్పున గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేస్తామని చెప్పి తీరా పంట చేతికి వచ్చిన తర్వాత జిపిఐ సంస్థ వారి నియమించుకున్న కమిషన్లు ఏజెంట్లు కలిసి రైతులని మోసం చేయాలని అది తక్కువ ధర కొనుగోలు చేయాలని కుట్ర పడుతున్నారని దీన్ని గ్రహించిన రైతులు నిలదీస్తే మేము కొనేది లేదు అని దబాయిస్తూ రైతుల మీద ఎదురు దాడి చేస్తున్నారని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు కలగజేసుకొని తక్షణమే వారు ఇచ్చిన మాట ప్రకారం గా ఎకరాకు 15వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని, లేదా ఒక ఎకరానికి 70 వేల నుండి లక్ష రూపాయలు వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేసిన పొగాకును కొను గోలు చేయకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు సాగు చేసిన రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కె.ఉమామహేశ్వర్ రైతు సంఘం నియోజక గౌరవ అధ్యక్షులు కారన్న, రైతు సంఘం మండల కార్యదర్శి, సిద్ధ లింగప్ప, ఓబులేసు, ,నెట్టికంటయ్య, నరసింహులు, ఉరుకుందు, హనుమంతు, గుండు బాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

● జిల్లా కలెక్టర్ రంజిత్ భాష



**కర్నూలు ఏప్రిల్ 21:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో వచ్చిన సమస్యల వినతుల లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో వచ్చిన కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామ సర్పంచి, గ్రామ ప్రజలు, మా గ్రామంలో కరెంట్ ఆర్ డి ఎస్ పనుల ద్వారా కొత్త కరెంటు స్తంభాలు కొన్నింటిని ఏర్పాటు చేశారు, పాత కరెంటు స్తంభాలను కొన్నింటిని తొలగించలేదు, వీధిదీపాలను ఏర్పాటు చేయలేదు, పనులను ఆపేశారు, పనులను పూర్తి చేయించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కర్నూలు నగరంలోని 39 వ వార్డు మమతా నగర్ కాలనీవాసులైన, లక్ష్మీ, సరళమ్మ, ఖాజాబీ,సి మునెమ్మ, రాములు, తదితరులు మా మమతా నగర్ లో డ్రైనేజ్ సరిగా లేనందున రోడ్లపైకి మురుగనీరు ప్రవహిస్తూ నడవడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉన్నది కావున డ్రైనేజీ కాల్వలను రిపేరు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కర్నూలు నగరం బంగారు పేట నివాసి %వీ% దర్రెప్ప, నేను బీదవాడిని నా భార్య లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతున్నది, మా ఇంటిలో మరుగుదొడ్డి లేదు కావున దయతో మాకు మరుగుదొడ్డి ని మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోండి

● వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ఏప్రిల్ 21:-** వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారుసోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలు" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింత చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను "9552300009" నెంబర్ ద్వారా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 15వ తేది నుండి ఇంటివద్ద నుంచే పౌరసేవలు మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం అయ్యాయన్నారు.ఈ వేదిక ద్వారా ప్రజలు ప ధృవపత్రాలు, లైసెన్సులు, పన్నుల చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్ష ఫలితాలు వంటి 250 కి పైగా సేవలను పొందవచ్చునన్నారు. అవినీతికి తావు లేకుండా వేగంగా సేవలు అందించేందుకు ఇది మరో ప్రగతిశీల చర్యగా నేటి సుపరిపాలనలో నిలవనుందన్నారు.ఈ సువర్ణావకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకొని , తమకు కావలసిన పౌర సేవలను త్వరతగతిన పారదర్శకంగా పొందగలరని కలెక్టర్ కోరారు.వాట్సాప్ మెసేజ్ మాత్రమే కాదు, వాయిస్ మెసేజ్ ద్వారా కూడా సేవలు అందే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా మెచ్చుకోదగిన విధంగా వ్యవస్థ రూపొందించబడిందన్నారు. స్మార్ట్‌ఫోన్ లేని వారి కోసం ఎస్ఎంఎస్ ద్వారా సేవలు పొందే అవకాశాలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు. ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా అన్ని శాఖల డేటాను అనుసంధానిస్తూ, ప్రతి పౌరుడి సమాచారం ఆధారంగా సేవలను అందించను న్నారన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ధృవపత్రాల నిజనిజాలను గుర్తించే సదుపాయం కూడా ఈ వేదికలో ఉంటుందన్నారు. ప్రస్తుతం మనమిత్ర తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని భాషల్లో సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నారన్నారు.ఇళ్లకు వెళ్లి , సంబంధిత గృహ యజమానికి వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తూ కరపత్రములను అందించాలన్నారు. అదే విధంగా శక్తి యాప్, సైబర్ నేరాల పైన కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా ఉంటాం అన్నమాట నిలబెట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి




**ఆలూరు, అరికెర ఏప్రిల్ 21:-** కార్యకర్తలకు అండగా ఉంటాం అన్నమాటను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం వైసీపీ నాయకులు వైయస్సార్ పార్టీ సానుభూతిపరుడు అనేకక్షతోనే ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను టీడీపీ కార్యకర్తలు జనవరి నెలలో అతి దారుణంగా హత్య చేశారని, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని ఆరోజు అరికెర గ్రామంలో అంతక్రియలో పాల్గొన్న జిల్లా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ హత్య జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. 5 లక్షల రూపాయల చెక్కుని ఆ కుటుంబానికి అందజేయమని ఆదేశించారన్నారు. అందులో భాగంగానే ఆలూరు నియోజవర్గం అరికెర గ్రామంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ,ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, కర్నూలు జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు శశికళ లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం పక్కనపెట్టి రెడ్ బుక్ పాలన నడుస్తుందని టిడిపి నాయకుల దాడిలో గాయపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. కర్నూలు జిల్లా వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివోహం సేవలు నిరాటంకంగా కొనసాగుతాయి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 21 :-** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు నిరాటంకంగా కొనసాగుతాయని సంస్థ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం సభ్యులు, బెంగళూరు కు చెందిన రామయ్య, రాజశేఖర్, మురళీ ల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం,
22 ఏప్రిల్ 2025



# ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

- భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటలకు ఎరువులు వాడాలి
- వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి
- వి.కొత్తపల్లి ఆర్.ఎస్.కె లో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని పరిశీలించిన ఏ.ఓ.



**వేముల ఏప్రిల్ 21:–** వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతు కూడా "భూసార పరీక్ష''లు తప్పనిసరిగా చేయించుకోవాలనీ మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండల పరిధిలోని వి.కొత్తపల్లి ఆర్.ఎస్.కే (రైతు సేవా కేంద్రం) లో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ అందులో భాగంగా ఏ.ఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ... ప్రతి రైతు తమ పొలాలు ఖాళీగా ఉన్నచో భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. 2025–26 సీజన్ కు గాను వేముల మండలం మొత్తానికి 528 మట్టి నమూనాలు సేకరించాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించారు అని తెలిపారు. ఒక్కొక్క రైతు సేవ కేంద్రం పరిధిలో దాదాపు 60 మట్టి నమూనాలు సేకరించాలని తెలిపారు. రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలను సేకరించి, తమ పొలాల్లో నత్రజని, బాస్వరము, పోటాస్ వంటి పోషకాల లభ్యత, ఉదజని సూచిక, లవణ సాంద్రత, సేంద్రీయ కర్బణము మొదలగు పోషకాలు ఎంత పరిమాణంలో ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకొని పంటలు సాగు చేసినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా వచ్చి రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి సంతోష్,వీఆర్ఏ భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు

# ఐఎన్‌టియుసి కార్మికులకు అండగా ఉంటుంది: బి బతుకన్న



**కర్నూలు ఏప్రిల్ 21:–** కర్నూలు జిల్లా కార్మికులకు ఐఎన్ టి యు సి అండగా ఉంటుందని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న తెలిపారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సుమారు 120 మంది కార్మికులు ఐ ఎన్ టి యు సి లో చేరడం జరిగింది. నూతనంగా ఉమ్మడి కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిషోర్ సునీల్ విజయ్ కుమార్ తన అనుచరులతో చేరడం గర్వకారణమని ఈ సందర్భంగా జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు బుగులు బతుకన్న కిషోర్ ని పార్టీ కండువా కప్పి ఆహ్వానించి నియామక పత్రం అందించారు. కార్మికులు ఐ ఎన్ టి యూ సి లో చేరడం శుభపరిణామం. కార్మిక సమస్యలు తీర్చుకోవాలంటే సంఘాలన్నీ ఐక్యతతో నుండి సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందనీ కాబట్టి కిషోర్ లాంటి అనేకమంది కార్మికులు ఐఎన్టీయూసిలో చేరడం చాలా సంతోషం. అలాగే మాజీ ఎమ్మెల్సీ యం సుధాకర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఐఎన్టీయూసి ఐఎన్టియుసి అంటే కాంగ్రెస్ పార్టీ రెండు ఏకమై పార్టీని బలోపేతం చేయడానికి ఐఎన్టీయూసీ పనిచేస్తుందని అన్నారు. కార్మిక సంఘాలన్నీ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటాయన్నారు. ఇంకా అనేక సంఘాలు ఐఎన్టీయూసీలో చేరుతామని అంటున్నారు. రాబోయే దినాలలో అనేక మంది కార్మికులు ఐఎన్టియుసిలో చేరబోతున్నారు. ఇది కర్నూలు జిల్లాలో ఒక సంచలం అని గుర్తించు కోవాలన్నారు. ఐ యన్ టీ యూ సి జిల్లా అధ్యక్షుడు బతకన్న మాట్లాడుతూ ఐఎన్టీయుసీ సంఘం బలమైన సంఘం. ఈ పార్టీలో ఉన్న వారికి ఎంత జటిలమైన సమస్య ఐన గాని పరిష్కరించుకునే అవకాశం ఒక్క ఐఎన్టీయూలోనే ఉందన్నారు. లంచాలకు తావు లేకుండా ఐఎన్టియుసి పనిచేస్తుందని అన్నారు. ఐఎన్టియుసి సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ మాట్లాడుతూ ఐ ఎన్ టి యూ సి లో పనిచేయడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. నూతనంగా చేరిన కిషోర్ విజయ సునీల్ కుమార్ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన నేను శాయశక్తుల ఐ ఎన్ టి యూ సి బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్ మాట్లాడుతూ ఐ ఎన్ టి యూ సి దాదాపు 78 సంవత్సరాల క్రితం ఉద్భవించిందని అన్నారు. గల్లి నుండి డిల్లీ దాకా కార్మికుల సమస్యల కొరకు ఐ ఎన్ టి యూ సి పోరాడుతుందని అన్నారు. మున్సిపాలిటీ కార్మికుడు రేపల్లె సురేష్ మాట్లాడుతూ మనమందరము ఐక్యతతో ఉండి మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమం లో గవర్నమెంట్ ప్రెస్ సూరకు భాష , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు

**గద్వాల,ఏప్రిల్ 21:** గద్వాల నియోజకవర్గం జోగులా ంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల,బిఆర్ఎస్ పార్టీ డి.శేఖర్ నాయుడు మాట్లాడుతూ.ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి మరియు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని,డి.శేఖర్ నాయుడు,పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గద్వాల నియోజకవర్గ,బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు,ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పలు గ్రామాలలో వరంగల్ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,యూత్ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర జయంతికి అధికారికంగా గుర్తించడం అభినందనీయం

- వీరశైవులు ప్రభుత్వానికి రుణ పడి ఉంటారు
- గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహాస్వాములు



**ఉరవకొండ ఏప్రిల్ 21:–** బసవేశ్వరుల వారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహాస్వాములు, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహా స్వాములు మరియు నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఈ మేరకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది వరకే కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో బసవ జయంతిని అధికారికంగా గుర్తించడం జరిగిందని ఇప్పుడు ఈ గుర్తింపు మన రాష్ట్రంలోనూ దక్కడం హర్షణీయమన్నారు.వీరశైవుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఇందులో భాగంగా ప్రధానంగా కేంద్రం ద్వారా వీరశైవులను ఓబీసీలుగా గుర్తించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.**బసవ జయంతి వేడుకలు జయప్రదం చేయండి.** ఉరవకొండ పట్టణంలో మే ఒకటవ తేదీన గురువారం రోజు జరిగే బసవ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని గవి మఠం ఉత్తరాధికారి, నియోజకవర్గం%శ్రీ% వీరశైవ సంక్షేమ సమాజం కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు. సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ బసవ జయంతి వేడుకలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి వీరశై వుడు తప్పక తరలివచ్చి పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో తాలూకా వీరశైవ సంక్షేమ సమాజం కమిటీ సభ్యులు పాటిల్ నాగనగౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్ దేశాయ్ వీరేష్, మోపిడి చంద్ర మౌళి చీకలగురికి బొజ్జప్ప , సత్యనారాయణ ,రాకెట్ల వీరేష్ స్వామి మల్లాపురం,, యోగి స్వామి,జయరామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి నీలకంఠ డిష్ మల్లికార్జున, రామ్మోహన్, దేశాయ్ యర్రిస్వామి మేటి నాగరాజు దేశాయ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విలీనం పేరుతో పాఠశాలను తరలింపు ఆపండి

- ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్



**ఉరవకొండ ఏప్రిల్ 21:–** సింగనమాల మండలం రాచేపల్లి గ్రామంలో బీసీ కాలనీలో విలీనం పేరుతో పాఠశాలను తరలింపు ఆపండి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ రాచేపల్లి గ్రామంలో ఎంపీపీఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 తరగతునుండి 5 తరగతి మూడు రూములతో పాఠశాల నడుస్తుంది. అయితే ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వల్ల 1,2 తరగతులను 3,4,5 తరగతులను విడగొట్టి పక్కనున్న పాఠశాలలో కలిపే ప్రయత్నం చేస్తున్నది, అని విద్యార్థి తల్లిదండ్రులు గతంలో మండల విద్యాధికారికి విన్నపం చేసిన, పట్టించుకోలేని పాపాన ఉంది. అందుకు కావున ఏదైతే ప్రభుత్వ నిబంధన వలన పాఠశాలలో మాత్రం వలన పిల్లలు విద్యార్థి తల్లిదండ్రులు నాన్న ఇబ్బందులు లో ఏర్పడతాయని, తల్లిదండ్రులు అధికారులు జరుపుకుంటున్నారు, పాఠశాలకు వెళ్లాలన్న, ఒకే రోడ్డు ఉంది, ఆ రోడ్డు మీదే వాహనాలు పశువులు, విద్యార్థులుపోవాల్సిన అవసరం వస్తుంది అలా వెళ్తే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, విద్యార్థి తల్లిదండ్రులు అధికారులు వేడుకుంటున్నారు, పేద తల్లిదండ్రులను దయవుంచి, పూర్వ పద్ధతిలో ఉన్న పాఠశాలను అలాగే కొనసాగించాలని అధికారులకు విన్నపించుకుంటున్నాం, లేనిపక్షంలో, అధికారులు ఎంత విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు విద్యను అభ్యసించుకుంటామని విద్యార్థి తల్లిదండ్రులు తొక్కుకొస్తున్నారు, ఈ ఎస్ఎఫ్ఐ నాయకులు, విజయ్, విద్యార్థి, తల్లిదండ్రులు రమేష్, రవి, రవీంద్ర, బాలు, జయప్రకాష్, వంశి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**జోగులంబ ఏప్రిల్ 21:** గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం ఈడుగోనిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు సమక్షంలో వారి స్వగృహం నందు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు రమేష్,చంద్రన్న, రాజు,గోవర్ధన్, బిసన్న,నరసింహులు, కొండపల్లి రాజా,చెన్నయ్య,బిసన్న మరియు తదితరులుకు బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే దిక్సూచి: ఎంఈఓ



**గోదావరిఖని: ఏప్రిల్ 21:** పెద్దపల్లి జిల్లా యూపీఎస్ ఎల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బొప్ప శ్రీనివాస్ (సోషల్)సోమవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి మండల విద్యాధికారి విమల పాల్గొని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాధికారి విమల, ఇతర అతిథులు మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేసిన విద్యాసేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్నాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జే కమలాకర్ రావు, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్, సీనియర్ పాత్రికేయులు రాజలింగం వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాల లక్ష్మీనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు రాజమౌళి , రాములు, రేణుక, పరమేశ్, ఏఏపిసి చైర్ పర్సన్ రఘున , గ్రామ ప్రజలు, విద్యార్థులు , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**కడప ఏప్రిల్ 21:–** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప ఏప్రిల్ 21:–** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ యజమాని పెద్దదిక్కు చనిపోయిన కారణంగా శ్రీ పాద ట్రస్ట్ వారు ఆర్థిక సహాయం

**కాటారం, ఏప్రిల్ 21:** మండలంలోని పోతులవయి గ్రామంలో చల్ల దేవేందర్ ఇటీవల హత్మ హత్య చేసుకొని చనిపోగా విషయాన్నీ తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయన్ని అందించారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆత్మహత్యకు పాల్పడిన చల్ల దేవేంద్ర కుటుంబానికి ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అలీమ్ గ్రామ యూత్ అధ్యక్షుడు మంతెన రాకేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు మంతెన సుధాకర్, పట్టి శ్రావణులు 2500నగదు 50కేజీ బియ్యం గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ షఫి చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. మంతెన నరేష్, శ్రీను, రమేష్, శ్రీకాంత్ సుధాకర్ పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాల కల్పన

- శిక్షణా కాలంలో భోజన, వసతి, యూనిఫామ్ అందజేత
- రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల పండుగ
- గుణపాటి దీపక్ రెడ్డి, చైర్మన్, సీడాప్



**విజయవాడ ఏప్రిల్ 21:-** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించటంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అందిస్తున్నా మన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతోపాటు వసతి, యూనిఫామ్ మరియు కోర్స్ మెటీరీయల్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రిని నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇంకోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు. ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత అందిపుచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుచున్నామని ఆ ప్రకటనలో తెలియజేశారు. కోర్స్ మరియు శిక్షణా కేంద్రాల వివరాలకు ఈ క్రింది లింక్ ను క్లిక్ చేయగలరు https://seedap.ap.gov.in/SEEDAP/CoursesInCenter.aspx.. మరిన్ని వివరాలకు 0866-2571125, 80088 79191

# నంద్యాలలోని గ్రామాలకు స్మశాన స్థలాలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: సిపిఎం



**నంద్యాల ఏప్రిల్ 21:-** నంద్యాల మండలంలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ అయిన శ్రీ రాజకుమారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి.బాల వెంకట్ ఆయా గ్రామంలో ఉన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు రత్నమయ్య, వరమయ్య, ప్రభుదాస్, కుమార్, పెరుమాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాండురంగాపురం మజరా గ్రామమైన బాపూజీ నగర్, భీమవరం గ్రామాల్లో స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు అవుతున్న నేటికీ చనిపోతే పూడ్చడానికి స్థలాలు లేకపోవడం కాలువలో పూడ్చుకోవాల్సి వస్తుందని అన్నారు.ఆ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఎప్పుడో 30 సంవత్సరాల కిందట వేసిన స్తంభాలు నేలకు ఒరిగి ఉన్నాయని ఎప్పుడో 35 సంవత్సరాల కిందట వేసినటువంటి సిమెంట్ రోడ్లు పగిలిపోయి చిన్నపిల్లలు ముసలోళ్ళు చాలామంది కిందపడిపోతున్నారని అలాగే సైడు కాలువలు లేక డ్రైనేజీ నీళ్లు పోవడానికి లేక ఇంటి ముందరనే నీటి గుంటలు చేసుకొని బ్రతకవలసినటు వంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బిల్లలాపురం గ్రామంలో స్మశానం ఉంది కానీ ఊర్లో ఉన్నటువంటి మొరిగినీరు అంతా స్మశానంలోనికి పోవడం వల్ల అక్కడ చనిపోతే పుడ్చుకోవడానికి మురుగునీటిలోనే కూర్చోవాల్సినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. నంద్యాలకు కూతవేటు దూరంలో ఉన్నటువంటి గ్రామాలలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారులు ఒకసారి గ్రామాలను సందర్శిస్తే ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు తెలుస్తాయని అన్నారు. బాబూజీ నగర్ గ్రామానికి వచ్చే నిధులన్నీ పాండురంగపురంకు తీసుకుపోయి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ పక్కనే ఉన్న ఎక్కువ శాతం దళితులు బీసీలు ఉన్నటువంటి బాబూజీ నగర్ ను గాలికి వదిలేసి పాండురంగాపురం అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఆ గ్రామం పై వివక్షత కొనసాగిస్తారని వారన్నారు. నంద్యాల మండలం లోని అన్ని గ్రామాల్లోని ప్రధాన సమస్యలు, స్మశానం స్థలం సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలందరినీ కదిలించి దశలవారీగా ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు రత్నమయ్య, వరమయ్య, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, మద్దిలేటి,కృష్ణ, విజయ్, రామసుబ్బయ్య తోపాటు ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాయలసీమ మిల్క్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ఆదోని ఏప్రిల్ 21:-** స్థానిక ఆదోనిలో ఉన్నటువంటి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సార్ కి సమస్యతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార పీఠం ఎక్కి 10 నెలలు గడిచింది.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించి మోసం చేసింది.సూపర్ సిక్స్ హామీలతో పాటు స్త్రీలు,నిరుద్యోగులు, కార్మిక,కర్షిక, ఉద్యోగ,విద్యార్థి,దళిత,బహుజన,ఆదివాసి, మైనార్టీలు వెనుకబడ్డ ప్రాంతాలవారి వృత్తులో కుల మతాల వారిగా 59 భాగాలు కలిసి 176 హామీలను కూటమి ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి హామీలను ఇచ్చింది. దీంట్లో ఉచిత వంటగ్యాస్,వృద్యాప్య పించను తప్ప ఏ ఒక్కటి అములుకు నోచుకోలేదు అది కూడా షరతులతో కోత విధించి తగ్గించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.ఇందులో భాగంగా మహా శక్తి పథకం పేరుతో ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు. ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రమంతా అన్నారు. అది కూడా జిల్లాలకు పరిమితి చేస్తాం అది కూడా గ్యారెంటీ లేదు యువగలం పేరుతో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నా మాట నిరాశ చేశారు.నిరుద్యోగ భృతి అన్నారు. నెలకు 3000 రూపాయలు హామీ ఇచ్చారు. ఉద్యోగాలు లేవు,నిరుద్యోగ భృతి లేదు, పథకం మూసే లేదు,సంక్షేమ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయింపు లేవు,తల్లికి వందనం పేరుతో ఏటా 15000 రూపాయలు ఇస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మణి,రాజు,వెంకప్ప,మండల నాయకులు ప్రసాద్, ఈ ధర్నాలో పాల్గొని మాట్లాడారు.

# అవకాశాలకు హద్దు ఆవిష్కరణలతో కూడిన సృజనశీలతే



**పాలకొల్లు ఏప్రిల్ 21:-** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి )నందు 21-04-2025 సోమవారం అర్థశాస్త్ర విభాగం,గణితశాస్త్రం విభాగం మరియు ఐ క్యూ ఏ సి విభాగం-ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమాలలో భాగంగా ప్రపంచ సృజనాత్మకత మరియు ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా అంతర్జాల జాతీయ సదస్సు ఏర్పాటు చేయబడింది.ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ,భువనేశ్వర్ ఆచార్యులు డా నీమాయ్ మిశ్రా హాజరయ్యారు . వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం నేడు సృజనశీలతకు ప్రాధాన్యతనిస్తుందని ఎవరైతే సృజనశీలతను కలిగి వుంటారో వారికి ఇబ్బడి మబ్బిడిగా అవకాశాలు వస్తాయన్నారు .సృజనశీలతతో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికిన వారికి ప్రపంచం దాసోహమౌతుందన్నారు .అవకాశాలకు హద్దు ఆవిష్కరణలతో కూడిన సృజనశీలతే అని అన్నారు . నూతన ఆవిష్కరణలకు వయో భేదంతో పని లేదని మనసుతో సృజనశీలంగా చేసే ప్రయత్నమే సమాజాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తుందన్నారు. అనంతరం జంతుశాస్త్ర ,వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులతో ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన ఏర్పాటు చేసారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి కృష్ణ,ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ కె భద్రాచలం,అకాడమిక్ కో ఆర్డినేటర్ డా వి యామిని,అర్ధ శాస్త్ర అధ్యాపకులు డా సి హెచ్ ఉషారాణి,డా వి విజయలక్ష్మి ,గణిత శాస్త్ర అధ్యాపకులు శివకృష్ణ,రామలక్ష్మి,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి,జంతుశాస్త్ర విభాగాధిపతి డా యం రామకృష్ణ ,పిశ్రీనివాస రావు, సి హెచ్ రవికుమార్,జి డి శ్రీనివాసరావు ,వి రమేష్ ,దుర్గేశ్వరి ,ఉమ,దశరధ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఏప్రిల్ 21:-** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీ లో వెల్డింగ్ షాపు వలన వచ్చే శబ్దాలతో ఇబ్బందిగా ఉందని,అక్కారం పల్లిలో మూసివేసిన కాలువలు వినియోగంలోకి తేవాలని, కుక్కల బెడద తగ్గేలా చూడాలని, చంద్రశేఖర్ రెడ్డి కాలనిలో యూడీఎస్ కాలువ బ్లాక్ అవుతున్నది శాశ్వత పరిష్కారం చూపాలని, శ్రీకృష్ణ నగర్ లో తుడా ఉద్యోగి రోడ్డు ఆక్రమించి గోడ కట్టారు చర్యలు తీసుకోవాలని, నీటి కనెక్షన్ లేకున్నా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, రైతు బజారు వద్ద రోడ్డుపై అమ్మకాలు చేస్తుండడంతో రైతు బజారులో వ్యాపారాలు జరగడం లేదు పరిష్కరించాలని, తిలక్ రోడ్డు, రెడ్డి అండ్ రెడ్డి కాలనీల్లో మురుగు కాలువలు పూర్తిగా పాడయ్యాయి బాగు చేయాలని, కోరమేనుగుంట లో గిఫ్ట్ డీడ్ ఇచ్చినా టిడిఆర్ బాండ్ ఇవ్వలేదని, సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద కాలువపై బండలు తొలగించడంతో చెత్త వేస్తున్నారు పరిశీలించాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# ప్రణాళిక కార్యక్రమం



**లింగాల ఏప్రిల్ 21:-** మండలం లింగాల వెలుగు ఆఫీస్ నందు ప్రకృతి వ్యవసాయ 2025 - 26 ఖరీఫ్ ప్రణాళిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కన్వీనర్ యమ్మనూ రు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు కూడా పాటించాలి విచ్చలవిడిగా విపరీతంగా రసాయనాలు విషపూరిత మందులు పంటలపై వాడడం వలన వాటి అవశేషాలు ఆహార రూపంలో మళ్లీ మనమే తీసుకుంటున్నాము వాటి వల్ల ఆరోగ్యాలు దెబ్బ తినడం గాలి వాతావరణం కూడా కలుషితమై పోతున్నది కాబట్టి భావితరాలకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా పకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా మట్టి పరీక్ష చేయించుకోవాలని అది రేపటినుండి శాంపుల్ తీసుకోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా మట్టి పరీక్ష చేయించుకోవాలని క్షేత్ర సాయి వ్యవసాయ సిబ్బంది కూడా ఈ ప్రణాళికలో రైతుల డేటాను ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సహకరించి ప్రతి గ్రామంలో ఉన్న రైతులను పకృతి వ్యవసాయం వైపు మార్పు తీసుకురావాలని అన్నారు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ సంఘ సభ్యుల యొక్క సమూహాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రణాళిక విధానంలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా ప్రతి ఒక్క సభ్యురాలు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవాలని ఏ లాంటి పురుగుమందులు లేని కూరగాయలు తినాలని ఆయన అన్నారు, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట వ్యవధి కాలం పూర్తయిన తర్వాత కాళీ ఉన్న భూముల్లోనూ మరియు వర్షాధార భూముల్లోనూ సూక్ష్మ జీవుల కర్బన శాతం పెంచడానికి భూమిని జీవం పోయడానికి కోసం పి ఎం డి ఎస్ 25 రకాల విత్తనాలతో భూమిలో విత్తుకొని పూతదశలో భూమిలోకి ఫల్టర్ చేయడం వలన భూమిలో కుళ్ళి భూమికి సారవంతం వస్తుంది పశు వులకు మేతగా కూడా ఉపయోగించుకోవచ్చు వాటి వేర్లు ద్వారా భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాల మండల్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, మాధవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రామాంజనేయులు, ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, మండల ఇన్చార్జి జయ నాయక్,ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏ ఈ ఓ లు, వివో ఏలు, వి ఏఏ లు, ఆదర్శ రైతులు, మండల అధ్యక్షురాలు పాల్గొనడం జరిగింది



# వక్ఫ్ ఆస్తులను కాపాడాలని బోర్డు ఇన్స్పెక్టర్‌కు వినతి

**కడప ఏప్రిల్ 21:-** కడప నగరం గూడూరు గ్రామ పొలంలో సర్వే నెంబరు 305 . లో మద్య ఖాన్ మస్జిద్ పేరుమీద ఆర్ఎస్ఆర్ ప్రకారం.3.24 ఎకరాలు భూమి ఉన్నది.వక్ఫ్ బోర్డు కి సంబంధించిన విలువైన భూమిని, రూములు, బంకులు, వేసిన అక్రమదారులను ఆక్రమిస్తున్నా విషయం కడప జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ వసీం అక్రమ్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షు లు షేక్ దస్తగిరి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను కాపాడాలని అలాగే సూచిక బోర్డు లు ఏర్పాటు చేసి అక్రమ దారులు కు నోటీసులో ఇవ్వాలని కోరడమైనది. గతంలో ఈ విషయాన్ని పలుసార్లు జిల్లా అధికా రుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది కానీ ఇంతవరకు అధికా రులు వక్ఫ్ఆస్తులకు సూచిక బోర్డును ఏర్పాటు చేయలేదు.వక్ఫ్ బోర్డు వారు సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోతే ప్రజల్లోకి తీసుకువెళ్లి ఉద్యమం చేస్తామని తెలియజేయడం జరిగింది. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. త్వరలో సూచిక బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సురక్షపై అవగాహన



**రాయచోటి ఏప్రిల్ 21:** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల వారు సోమవారం నాడు కళాశాల ప్రాంగణంలో సైబర్ సురక్ష అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నిట్ ఫౌండేషన్, తిరుపతి సంస్థ నుండి ట్రైనర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, “డిజిటల్ యుగంలో సాంకేతికత వల్ల ప్రపంచం మన అరచేతిలోకి వచ్చేసింది. అయితే ఇదే సాంకేతికతను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి,” అని సూచించారు. ఫిషింగ్ మెయిళ్లు, ఫేక్ లింకులు, సామాజిక మాధ్యమాల మోసాల గురించి వివరించి, బలమైన పాస్‌వర్డ్ వాడటంతో పాటు వ్యక్తిగత సమాచారాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల డిజిటల్ అరెస్ట్, డ్రగ్స్, మనీ లాండరింగ్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అనుమానాస్పద లింకులు, సందేశాలు వచ్చినపుడు వెంటనే సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ప్రజల్లో చైతన్యం పెరిగితేనే సైబర్ నేరాల తగ్గుదల సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ నిపుణులు మహేశ్వర బాబు, హేమ, కళాశాల ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. కె. నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు సైబర్ సురక్షపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రవీణ్ కుమార్‌ను కళాశాల తరపున సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.

# 24 న ఎక్సైజ్ కేసులోపట్టుబడ్డ వాహనాల వేలం: సీఐ రవిచంద్ర

**ఉరవకొండ ఏప్రిల్ 21:** ఉరవకొండ ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు ఎక్సైజ్ కేసులలో పట్టుబడి ప్రభుత్వానికి జప్తు కాబడిన 6 ద్విచక్ర వాహనాలు మరియు ఒక టాటా సుమో వాహనాలకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ నందు ఈ నెల 24వ తేదీన గురువారం నాడు అనంతపురం డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల వారు 24.04.2025 తేదీన ఉదయం 10.00 గంటలకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఆధార్ కాపీ, పాన్ కాపీ తో హాజరు అయ్యి Rs.3000 దరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సీఐ రవిచంద్ర విడుదల చేసిన ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

## వేసవిలో జర్నలిస్ట్‌లు భద్రత పాటించాలి: కె.వేణుగోపాల్,సెట్కూరు సిఈఓ



**కర్నూల్ ఏప్రిల్ 21:-** వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలని సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ సూచించారు. సోమవారం నగరంలోని సమాచార శాఖ భవన్ లో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ లు విజయ్ కుమార్,చంద్రశేఖర్ లు మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయ్,చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, భూపల్,రమేష్,సుధాకర్,మురళి,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**● డిఎల్ఎస్సి(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) సమావేశం**




**కడప ఏప్రిల్ 21:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక లభ్యత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డిఎల్ఎస్ సి) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఇసుక రీచుల వద్ద ఎంత క్వాంటిటీ బుక్ చేసుకుంటున్నారు. ఎంత నిల్వ ఉంటుంది రోజువారి డేటాను రికార్డును తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడానికి విఆర్వోలు, విఆర్ఏ లను లేదా అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ అధికారులను పర్యవేక్షక ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి ఇసుక రవాణాలో క్రమాలు జరగకుండా చూడాలన్నారు. ద్వారా నిర్ణయించబడిన నిర్వహణ ఖర్చులు సప్లై పాయింట్ల వద్ద బ్యానర్‌పై ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు. ఆపరేటింగ్ ఏజెన్సీ యొక్క బ్యాంక్ ఖాతాలలోకి మాత్రమే డిజిటల్ చెల్లింపులు వినియోగదారుల ద్వారా జరగాలన్నారు.వర్షాకాల సీజన్ లోపు ఇబ్రహీంపట్నం రీచ్ నుండి లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను స్టాక్ పాయింట్ లో నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ నిర్ణయించిందన్నారు. జిల్లాలో 6 సెమి మెకనైజ్డ్ ఇసుక రీచుల నిర్వహణకు నోటిఫికేషన్ ఇవ్వాలని, అలాగే.. అదనంగా అందుబాటులో ఉన్న డిసిల్టేషన్ పాయింట్లను గుర్తించాలన్నారు.అలాగే ప్రతి స్టాక్ పాయింట్ వద్ద సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలన్నారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని స్టాక్ రీచ్ లను తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ఇసుక పంపిణీ ప్రక్రియ నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఓబులమ్మ, గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు, రీజినల్ ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంకి రామవరం రాజకీయ పంచాయతీ

వైసిపి అధికారంలో ఉండగా రామవరం వైసిపి నేత అప్పటి మాజీ(ప్రస్తుత) ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై బహిరంగంగా పలు ఆరోపణలు చేయడం, అతిగా సవాల్ చేయడంతో ఇప్పుడు వాటికి వివరణ ఇచ్చుకునే పరిస్థితి నెలకొంది.ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి అప్పటి ఆరోపణలకు సమాధానం చెప్పాలని తనని హెచ్చరించడం జరిగిందని రాజమహేంద్రవరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి వెల్లడించారు.తనకి ప్రాణహాని ఉందని పార్టీ తూ. గో. జిల్లా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని వెంటపెట్టుకుని జిల్లా ఎస్ పి కి వివరించారు.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ది ఒకే గ్రామం (రామవరం) కావడంతో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది.వేణు,మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై పలు ఆరోపణలు చేయడంతో అనపర్తి రాజకీయం రసకందాయంలో పడింది.అయితే వైసిపి"కౌంటర్" కి "కూటమి ఎన్ కౌంటర్" తప్పదని రెండు రోజులు ఆలస్యమవ్వచ్చేమో కానీ ఎన్ కౌంటర్ పక్కా అని ఇది ఎటువంటి పరిస్థితులకు దారి తీస్తుందోనని అనపర్తి నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.ఇప్పుడిప్పుడే వైసిపి నేతలు మేము సైతం "సిద్దం" అంటూ నోరు విప్పడంతో అనపర్తిలో రాజకీయ ప్రకంపనలు మరోసారి అనపర్తి నియోజకవర్గంలో సృష్టించే అవకాశం ఉందని జోరుగా చర్చ సాగుతోంది.చివరికి రామవరం రాజకీయ "పంచాయతీ"రాజమహేంద్రవరం వరానికి చేరిందని ఇది చిలికి చిలికి గాలి వానలా మారి రాజకీయ ప్రకంపనలు సృష్టించడం ఖాయమనే చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుంది.



## కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి

**● జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**



**కర్నూలు ఏప్రిల్ 21:-** నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ కోరుతూ కర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ బృందం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారంకర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలిసి వినతిపత్రం అందచేశారు.జర్నలిస్ట్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ప్రెస్ క్లబ్ లు ఉండడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి సులభతరం అవుతుందని అన్నారు.అదేవిదంగా కర్నూలులో ప్రెస్ క్లబ్ లేకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ శాఖల్లో ప్రజలు పడుతున్న సమస్యలను ఎవరికి పిర్యాదు చేయాలో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు.దీంతో ప్రజలకు,జర్నలిస్ట్ లకు నష్టం వాటిల్లుతుందన్నారు.కావున అధికారులు కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే సమస్యపై పరిశీలన చేసి పరిష్కరించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ తరపున పి. వెంకటేశ్వర్లు,భూపాల్, రమేష్, విశ్వనాథ్, శివ,వీరేష్,శివయ్య,సుధాకర్,మురళి, రాజు,దేవరాజు,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## దెబ్బతిన్నా అరటి పంట రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది: జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్

**● వేముల మండలంలో దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన దాసరి రవిశంకర్**



**వేముల ఏప్రిల్ 21:-** దెబ్బతిన్నా అరటి పంట రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందనీ, నష్టపోయిన రైతులకు సకాలంలో నష్టపరిహారాన్ని అందించేందుకు జనసేన పార్టీ కృషి చేస్తుందని జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక వేముల,మీదిపెంట్ల,వేల్పుల గ్రామాలకు సంబంధించిన అరటిపంట గత శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు, వడగండ్ల వర్షానికి పలు గ్రామాల్లో అరటి పంటలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లిన విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ దాసరి రవిశంకర్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. అందులో భాగంగా రైతులతో కలిసి మాట్లాడి సంబంధిత పెట్టుబడి వివరాలు మరియు వాటిల్లిన పంట నష్టం పై ఆరాదీశారు.అనంతరం డాక్టర్ దాసరి రవిశంకర్ మాట్లాడుతూ... వేముల మండలంలో దాదాపు 210 హెక్టార్లు కు పైగా పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోందనీ.మరో 10 రోజుల్లో చేతికి వచ్చే పంట మరియు మరో రెండు నెలల్లో పంట చేతికొచ్చే సమయంలో ఇలా ఈదురు గాలులకు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరటికి ఎకరాకు రూ.1.40 లక్షలు వరకు పెట్టుబడులు అయ్యాయి అని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటి సమయంలో పంట నష్టపోవడంతో పూర్తిగా నష్టాన్ని తెచ్చిపెట్టిందని స్థానిక రైతులు తెలియజేశారు. అయితే ఈ విషయాన్ని జనసేన జిల్లా నాయకులతో కలిసి పార్టీ అధిష్టానం వరకు సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం వైపు అడుగులు వేస్తామని,నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం అనీ భరోసాని ఇచ్చారు.నష్టపోయిన రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటామని రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టము జరిగిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం జరిగే విధంగా కూటమి నాయకుల ద్వారా కూడా సహాయం చేసిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకుడు నాగ మల్లిఖార్జున, చెన్నకృష్ణా రెడ్డి, గంగులయ్య, రమణయ్య మరియు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా "శ్రీభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణం

**● గొందిపల్లిలో మార్మోగిన నమో వెంకటేశాయ గోవిందా నామ స్వరాలు**



**వేముల ఏప్రిల్ 21:-** వేముల మండలంలోని స్థానిక గొందిపల్లి గ్రామపంచాయతీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 1వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవన్నీ సంబంధిత కార్యనిర్వాసులు మరియు ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవం కన్నుల పండువుగా సాగింది.స్వామి అమ్మవార్లకు నిత్య తిరు కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా , మంత్రోచ్ఛారణలు, వేద పారాయణాలు, మంగళ వాయిద్యాలు మధ్య గడియారం కిరణ్ కుమార్ శర్మ చే సాగింది.ఆ సమయంలో ఆలయ ప్రాంగణం లో నమో వెంకటేశాయ,గోవిందా నామస్మరణతో మార్మోగింది. స్వామి అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనంద పరవశులయ్యారు.శ్రీ,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవం సందర్భంగా గొందిపల్లి గ్రామంలో ఉరేగించారు. ఈ సందర్భంగా నిత్య అన్నదానం చేశారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాటం, చెక్కభజన కార్యక్రమం ప్రజలను, భక్తులను ఆకట్టుకున్నాయి.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**పులివెందుల ఏప్రిల్ 21:-** అలియాన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్, పులివెందుల, ద్వారా పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం 100 మందికి అన్నదానం చేశారు. ఇప్పట్ల వద్ద గల లీలావతి వృద్ధాశ్రమం, పులివెందుల పట్టణంలోని దివ్యాంగుల ఆశ్రమం, నిరాశ్రయ వసతిగృహం, లింగాల దీనబంధు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని అన్నారు. మానవతా దృక్పథంతో సేవలు చేసినప్పుడే పుణ్యప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్. ఉదయ్ కిరణ్, సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్. కృప రాజ్, నెంబర్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**- గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**రాయచోటి ఏప్రిల్ 21:-** శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధమైన చర్యలను అణచివేయాలని జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ తక్షణమే చొరవ తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పంచాయితీ రాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరిచిపోలేనివి. ఆయని విగ్రహంపై దాడి చేయడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాక, సామాజిక శాంతికి భంగం కలిగించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించబోమని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో వసంతోత్సవం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 21:-** పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్ఠితమైన రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11వ రోజు సోమవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం 10 గంటలకు అశ్వవాహనం, త్రిశూల స్నానం నిర్వహించారు. అశ్వవాహనం పై వచ్చిన గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి గ్రామోత్సవంలో భక్తులు వసంతోత్సవం జరుపుకున్నారు. అనంతరం మద్యాహ్నాం నిర్వహించిన వృషభరాజములచే బండ లాగుడు పోటీలు నిర్వహించగా బంటుపల్లి గోపాల్ యాదవ్, (పి.ఆర్.పల్లె, నంద్యాల జిల్లా), తోట తిరుపాల్ రెడ్డి, మేడిమాకులపల్లె, అనంతపురం జిల్లా (చెన్నకేశవరెడ్డి %ఢ% ఆధికేశవరెడ్డి), మార్తల వెంకటసుబ్బారెడ్డి, (రంగసాయిపల్లె) కంబైన్డ్ తోగరచేటి నారాయణశర్మ, (రామేశ్వరం), రామ సుబ్బారెడ్డి, (హుసేనాపురం) కంబైన్డ్ చిన్న నాగన్న (నంద్యాల జిల్లా), మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి, (చౌటపల్లె, వైఎస్ఆర్ జిల్లా(కారంజయ %ఢ% అహోబిలం), నాగయ్య, కంబైన్డ్ శివకోటి యాదవ్, (పి.ఆర్.పల్లె), ద్వార్శల గురివిరెడ్డి (వైఎంఆర్ కాలనీ), కంబైన్డ్ రమేశ్ బాబు యాదవ్ (జివిపి కాలనీ), మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి, (చౌటపల్లె, వైఎస్ఆర్ జిల్లా) వరుసగా తొలి ఎనిమిది స్థానాలలో నిలవగా వారికి బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆలయ ఛైర్మన్ మార్తల రాజారెడ్డి తెలిపారు.

## మహబూబ్ బాషాకి హార్థిక శుభాకాంక్షలు తెలుపుతున్న మైనార్టీ మహిళలు

**పులివెందుల అర్బన్ ఏప్రిల్ 21:-** రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనటువంటి షేక్ మహబూబ్ బాషా తెలుగుదేశం మహిళ సభ్యులు సన్మానించే అభిమాన అభినందించడం జరిగింది ఇటీవలే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీ డి తెలుగుదేశం పార్టీలో చేరిన షేక్ గౌసియా హజ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనటువంటి షేక్ మహబూబ్ బాషా ను తమ స్వగృహం నందు కలిసి దుశ్యాలువ మరియు పూలమాలతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబ్ బాషా అక్కడున్న వారికి స్వీట్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో రమీజా,పీరమ్మ, లక్ష్మీదేవి,సమద్, బాబా, ఖాలీద్, మస్తాన్ లు పాల్గొన్నారు



# మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు. నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷-దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ది చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధి కారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహసనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ది చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి



సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ము కోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

---

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు



- సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా
- హెచ్చరికలను పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా.. వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తు న్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుం టున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ది అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది. . దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు. వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు అందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోంది. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చవుతోంది.

# నిస్సహాయతలో 'డబ్ల్యుహెచ్ఒ'

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ)కు అమెరికా అకస్మాత్తుగా నిధులు ఆపేసింది. దీంతో ప్రపంచ దేశాలకు వైద్య సహాయం తీరని ప్రతిబంధకంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థలో సంస్కరణలు తీసుకొస్తే సమర్థత పెరుగుతుంది తప్ప ఈ విధంగా నిధుల కోత వల్ల అమెరికాకు కానీ, ప్రపంచ దేశాలకు కానీ ఎలాంటి ప్రయోజనాలు సిద్ధించవన్న అభిప్రాయాలు వైద్య నిపుణులనుంచి వస్తున్నాయి. దీని వల్ల ఔషధాలు, వ్యాక్సిన్ల తయారీ, సరఫరా, వ్యాధి గుర్తింపు సేవలు, ఆరోగ్యవ్యవస్థ నిర్వహణ, సాంకేతిక సహకారం ఇవన్నీ మూతపడతాయని, అనేక జీవితాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందని బ్రౌన్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, వ్యాక్సిన్ అలియన్స్ గవి మాజీ సిఇఒ డాక్టర్ సేథ్ బెర్క్లీ తన ఆందోళన వెలిబుచ్చారు. గవి, వ్యాక్సిన్ అలయన్స్ అనేది ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య కూటమి.ప్రపంచం లోని సగం మంది పిల్లలకు అత్యంత ప్రాణాంతక వ్యాధులనుండి టీకాలు వేయడంలో సహాయపడడం ఈ కూటమి ప్రధాన లక్షం. 2000లో ఇది ప్రారంభమైనప్పటి నుండి ఒక తరానికి 822 మిలియన్లకు పైగా పిల్లలకు రోగ నిరోధక శక్తిని అందించడంలో, 14 మిలియన్లకు పైగా మరణాలను నివారించడంలో గవి సహాయపడింది. అలాగే 73 అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పిల్లల మరణాలను తగ్గించడంలో సహాయపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలోని ప్రాజెక్టు వ్యాక్సిన్ సేఫ్టీ నెట్ (విఎస్ఎన్)లో గవి వెబ్‌సైట్ సభ్యత్వం కలిగి ఉంది. ఈ వెబ్‌సైట్ సెక్రటేరియట్ కార్యాచరణ బడ్జెట్ ద్వారా నిధులు సమకూరుస్తుంది. అమెరికా ప్రభుత్వం ఇంతవరకు ఈ గవీ కూటమి సంస్థకు 13 శాతం వరకు నిధులు సమకూరుస్తుంది. ఇప్పుడు ట్రంప్ నిధులు నిలిపివేతకు నిర్ణయం తీసుకోవడం ఇలాంటి వ్యాక్సిన్ సహాయ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్ బెర్క్లీ చెబుతున్నారు.ప్రపంచ దేశాల్లో మొత్తం 75 మిలియన్ పిల్లలకు వ్యాక్సిన్లు అందకుండాపోతుందని ఆయన అంచనాగా చెప్పారు. మలేరియా, మెనింజిటిస్ వ్యాధుల చికిత్సకు ఇప్పుడు కొత్త రకమైన వ్యాక్సిన్లు తయారయ్యాయి. మెనింజిటిస్ అనేది మెదడును, వెన్నుపామును కప్పిఉంచిన కణజాల పొరలు. ఈ కణజాల పొరలు మెదడును, వెన్నుపామును రక్షిస్తుంటాయి. ఈ పొరలచుట్టూ ద్రవం సంక్రమణ పుర్రెలో మంట, వాపునకు కారణమవుతుంది. సకాలంలో దీనికి చికిత్స చేయకుంటే ప్రాణాంతకమవుతుంది. ఇప్పుడు దీనికి వ్యాక్సిన్ కనుగొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిధులు ఆపేస్తే ఈ వ్యాక్సిన్లను సరఫరా చేయడం కుదరదు. ఆఫ్రికాలో మెనింజెటిస్ ఎక్కువగా వ్యాపిస్తోంది. అలాగే మలేరియా కూడా ఆఫ్రికాలో చిన్నపిల్లల ప్రాణాంతక వ్యాధిగా ప్రబలుతోంది. ఇప్పటివరకు ఆఫ్రికాలో మలేరియా మరణాలు 94% సంభవించాయి.ఈ విపత్తు సమయంలో మలేరియా, మెనింజెటిస్ వ్యాక్సిన్లను అందించగలిగితే కొన్ని లక్షల పిల్లల మరణాలను నివారించడానికి వీలవుతుంది. సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా మలేరియా వ్యాక్సిన్‌ను తయారు చేసింది.ఇతర దేశాల మలేరియా వ్యాక్సిన్ కన్నా సీరం వ్యాక్సిన్ 60% చవక. అంతేకాదు భారీ మొత్తంలో ఈ వ్యాక్సిన్‌ను తయారు చేయవచ్చు. ఇది గేమ్‌ఛేంజర్ కావడానికి వీలుంది. అయితే దీన్ని అందుబాటులోకి తీసుకు రావాలంటే తగిన ఆర్థిక సాయం అవసరం. కానీ ఈ ఆర్థిక సాయమే అమెరికా బెదిరింపులోపడింది. భారత దేశంలో ట్రాన్స్‌జెండర్లలో హెచ్ఐవి ప్రాబల్యం విపరీతంగా పెరుగుతోంది. జాతీయ సగటు 3.13 శాతంతో పోలిస్తే హైదరాబాద్‌లో హెచ్ఐవి ప్రాబల్యం 6.17 శాతం వరకు ఉంది. అందుకని దేశం మొత్తం మీద హైదరాబాద్‌లోనే ట్రాన్స్‌జెండర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు అయింది.అమెరికా ప్రభుత్వం 'ప్రెసిడెంట్స్ ఎమర్జెన్సీ ప్లాన్ ఫర్ ఎయిడ్స్' పథకంకింద యుఎస్ ఎయిడ్ యాక్సిలరేట్ ప్రాజెక్టు ఆర్థికంగా, సాంకేతికంగా సహకరిస్తోంది. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఎన్ఎసిఒ) భాగస్వామ్యంతో 2030 నాటికి ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్షం పెట్టుకున్నారు. కానీ అమెరికా నిధులు ఆపివేయడంతో ఈ లక్షం ప్రశ్నార్థకమవుతుంది. ఇప్పటికిప్పుడు నిధులు సేకరణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం చాలా కష్టమని వైద్యనిపుణులు చెబుతున్నారు. దీనివల్ల హెచ్ఐవి చికిత్స ఆగిపోతుందని అంటున్నారు. ఈ చికిత్స సుదీర్ఘకాలం ఆపేస్తే మందులకు లొంగని వైరస్ శక్తి పెరుగుతుందని, అలాగే వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోతుందని, వైరల్ ప్రాబల్యం పెరిగిపోతుందని ఆందోళనచెందుతున్నారు. వాతావరణ మార్పులు అంటువ్యాధులపై తీవ్రప్రభావం చూపిస్తుంటాయి.అడవులను మనుషులు తమ స్వప్రయోజనాల కోసం ఆక్రమించడంతో వన్యమృగాలకు, కీటకాలకు నెలవు కరువై జనావాసాలకు చేరుకుంటున్నాయి. ఇప్పుడు జంతువులనుంచి కొత్త వైరస్ వ్యాధులు ఎక్కువగా సంక్రమించడం కొనసాగుతోంది. ఈ విధంగా కొత్త వ్యాధికారక బ్యాక్టీరియాలు 70% జంతువులనుంచే వ్యాపిస్తున్నాయి. ఈ వైరల్ వ్యాధులు చెలరేగిన సమయంలో ఎలాంటి వైద్యపరీక్షలు చేయకుండా యాంటీబయోటిక్స్‌ను విచ్చలవిడిగా వినియోగించడంతో యాంటీ మైక్రోబియల్ రిస్కమరింత పెరుగుతుంది. అంటే బ్యాక్టీరియాకు లొంగని దారుణ పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల మరిన్ని వైరస్ వ్యాధులు వ్యాప్తి కావడానికి దారితీస్తుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ కొత్తరకం వైరస్‌ల గుర్తింపునకు, వాటి నివారణకు కొత్త వ్యాక్సిన్ల తయారీకి ప్రపంచ దేశాలు ఎక్కువగా వెచ్చించవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే వైద్యసహాయ కార్యక్రమాలు అన్ని దేశాలకు అందుతాయి. ఈ దూరదృష్టి లేకుండా అమెరికా ఏకపక్షంగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు నిధులను ఆపేయడం వైద్యసంక్షోభానికి దారితీస్తుంది.



# మనందరికీ దేవుడు ఆ మహనీయుడు అంబేద్కర్...

- దళితులకే పరిమితం చేయడం సరికాదు.
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.
- అంబేద్కర్ పడినన్ని అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదు
- అన్నీ అధిగమించి అనుకున్న లక్ష్యానికి చేరిన మహనీయుడు. -చదువునంతా దేశానికి ధారపోసిన గొప్పనేత.
- అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్
- భారతరత్న ఇవ్వకుండా, ఎన్నికల్లో ఓడించిన దుర్మార్గమైన పార్టీ కాంగ్రెస్.
- అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పిన పార్టీ కాంగ్రెస్
- డెడ్ బాడీని ముంబయికి పంపి విమాన ఛార్జీలు చెల్లించాలని బిల్లు పంపిన నీచమైన పార్టీ కాంగ్రెస్.
- అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర.
- రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్ల కోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసింది.
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ.
- అంబేద్కర్ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సామాజిక సమరత దినోత్సవాలు..

**కరీంనగర్,ఏప్రిల్21:** భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగునా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భరత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో నిర్వహించిన 'సెమినార్' లో బండి సంజయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మానేరు అనంతరెడ్డి, దేవేందర్ రావు, అడవి కుమార్, డాక్టర్ గంగాధర్, రాజేందర్ రెడ్డి, సోమిడి వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగ పూర్తి పాఠం వివరాలు.... అంబేద్కర్ పడిన అవమానాలు ఎవరూ పడలే. అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు తీవ్రంగా యత్నించారు. అంబేద్కర్ ను దళితులకే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. కానీ అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు. సమాజానికి ఆరాధ్య దైవమయ్యాడు. అంబేద్కర్ ది అత్యున్నత గొప్ప చరిత్ర. చిన్న సమస్య వస్తే అసహనానికి లోనై లక్ష్య సాధనలో వెనక్కు వెళుతున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం.ఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డీ చేసిన తొలి భారతీయుడు మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి యావత్ ప్రపంచమే గర్వించదగ్గ అత్యున్నత ప్రజాస్వామ్యానికి బాటలు వేసిన గొప్ప మేధావి.ఇయాళ మనం ఇక్కడ ఇంత స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలువే. దళిత, బడుగు, బలహీనవర్గాల బిడ్డలంతా రిజర్వేషన్ల ఫలాలు అనుభవిస్తున్నారంటే ఆయనే కారణం. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులుసహా ఉన్నత పదవుల్లో దళిత, బహుజన బిడ్డలు కొనసాగుతున్నారంటే ఆ మహానుభావుడు పెట్టిన భిక్షే. ఆయన లేకుంటే మనం ఏమై పోతుంటిమో, ఎంతటి దుర్భర జీవితాలను అనుభవిస్తుంటిమో



తలుచుకుంటేనే భయమేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక జ్ఞాన శిఖరం. భారతదేశ భవిష్యత్తు. ఆయన జీవితమే దేశ ప్రజలందరికీ గొప్ప సందేశం. ఆయన రాసిన రాజ్యాంగమే మనందరికీ నిరంతరం రక్ష.అంతటి గొప్ప మహనీయుడి పుట్టకనుండి చనిపోయేదాకా జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అవమానాలే. అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి తినడానికి తిండలేక అల్లాడిండు. పస్తులున్నడు. అంటరానివాడికి చదువెందుకని సమాజమంతా హేళన చేసింది. స్కూల్ వెలివేసినా, అడగడుగునా అవమానించింది. అయినా కుంగిపోలే. అదరలే. బెదరలే. అంతకంటే కసితో చదువుకున్నడు. కరెంట్ లేకపోయినా వీధి దీపాల కింద, గుడ్డి దీపాల కింద చదువుకున్నడు. ఒక్క పూట తిండి తింటూ చదువుకున్నడు. ఉన్నత విద్యకు పైసల్లేకుంటే బరోడా మహారాజ్ దగ్గర 10 ఏళ్లపాటు పనిచేస్తానంటేనే ఆ సదువుకు పైసలిస్తామంటే ఒప్పుకున్నడంటే చదువు మీద ఎంత మక్కువే అర్ధమైతది. ఇయాళ ఆ చదువే మనందరికీ దారి చూపిస్తోంది. మన జీవితాల్లో వెలుగులు నింపుతోంది.అంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ జీవితాంతం అనేక అవమానాలకు గురిచేసింది. బ్రిటీష్ పాలనను మించి అవమానించింది. అంబేద్కర్ ను చరిత్రను తెరమరుగు చేసేందుకే అడుగడుగునా యత్నించింది. ఆ జ్ఞాన శిఖరాన్ని దళిత జాతికే పరిమితం చేయాలని చూసింది. చరిత్ర అంటే డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే అన్నట్లుగా విపరీతమైన ప్రచారం చేసుకుని ఆయనను తక్కువ చేసింది. ఆర్టికల్ 370 దేశానికి మంచిది కాదని, ఒకే దేశానికి రెండు చట్టాలు కరెక్ట్ కాదని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకిస్తే ఆయనను అవమానిస్తూ ఆ ఆర్టికల్‌ను ఆమోదించింది. హిందూ స్మృతి బిల్లును ఆమోదించింది. హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెడితే అడ్డు తగిలి అవమానించింది. కాంగ్రెస్ తీరుతో విసిగిచెంది రాజీనామా చేసి బయటకొచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే కమ్యూనిస్టులతో కలిసి రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించింది. డూప్లికేట్ గాంధీ కుటుంబ సభ్యులైన నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలకు భారతరత్న ఇచ్చుకుంది. కానీ ఆ అంబేద్కర్ మహాశయుడికి ఇవ్వకుండా, ఆయనను ఓడించిన కజ్రోల్కర్‌కు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేసింది. దళితుడిగా పుట్టడమే పాపమైందనే బాధతో బౌద్ధ మతాన్ని స్వీకరించేలా చేసింది. చివరకు అంబేద్కర్ చనిపోతే కూడా దేశ రాజధాని ఢిల్లీలో అంత్యక్రియలు జరగనీయకుండా అడ్డుకుంది.



మృతదేహాన్ని ముంబయికి తరలించింది. ఆ మృతదేహాన్ని పంపినందుకు విమాన చార్జీలు చెల్లించాలంటూ పుట్టెడు దు:ఖంలో ఉన్న అంబేద్కర్ కుటుంబ సభ్యులకు రశీదు పంపి ఘోరంగా అవమానించింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా నిరాకరించింది. ఎందుకంటే అంబేద్కర్ కు పేరొస్తది, భావితరాలు ఆయననే స్మరించుకుంటే డూప్లికేట్ గాంధీ కుటుంబ చరిత్ర తెరమరుగైపోతుందనే భయంతోనే కాంగ్రెస్ ఇదంతా చేసింది. **ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ చేసిన ద్రోహం,**కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రతిపాదిస్తే ఇది సరికాదని నెహ్రూ అన్నడు. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించుండా బీసీలను అవమానించింది. "రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని చెప్పడమే కాకుండా లోక్ సభలో ఈ రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ తిరస్కరించారు. ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించింది.ఆశ్చర్యమేందంటే రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్రలు చేసింది. మైనారిటీ సంతుష్టీకరణ కోసం మైనారిటీ విద్యా సంస్థలకు అనేక మినహాయింపులిచ్చింది. మైనారిటీ విద్యా సంస్థల్లో అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిషేధించింది. **అంబేద్కర్ పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత...** అంబేద్కర్ కు భారతరత్న అవార్డు వచ్చేలా చేసిన పార్టీ బీజేపీ. అంబేద్కర్ జయంతి రోజు రాష్ట్రీయ సమరసత దినంగా ప్రకటించి 120 దేశాల్లో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. పంచతీర్థాలను అభివృద్ధి చేసినం. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినం. సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహం ఏర్పాటు చేసినం. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారీ శక్తి వందన్ బిల్లును ప్రవేశపెట్టినం. ఆర్టికల్ 370ని రద్దు చేసినం. NCBC (జాతీయ బీసీ కమిషన్) కి రాజ్యాంగ బద్ధత కల్పించినం. దళిత, ఆదివాసీలకు రాష్ట్రపతిగా చేసినం. 12 మంది దళితులకు,27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించినం. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తున్నం. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీయే.

# బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోండి...

- వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరొస్తోంది
- సమాజ మార్పుకు క్రుషి చేసే యూట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించండి
- త్వరలో ఈ విషయంపై సీఎంకు లేఖ రాస్తా.
- రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం.
- కాంగ్రెస్ పాలనలో పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది.
- బీజేపీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటాం.
- వేములవాడ ఆలయ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా.
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొండి పట్టుదలతో పనిచేస్తున్నా.
- సైనిక్ స్కూలు ఏర్పాటుకు యత్నిస్తున్నా.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.







**వేములవాడ,ఏప్రిల్21:** ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మరింత సాయం చేస్తానని హామీసంజయ్ ను గజమాలతో సన్మానించిన ప్రెస్ క్లబ్ జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్ నిర్వాహకులు కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. అదే సమయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను కచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు.రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈరోజు సాయంత్రం వేములవాడకు విచ్చేసిన కేంద్ర మంత్రి స్థానిక ప్రెస్ క్లబ్ (ఐజేయూ) ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి గతంలో రూ.10 లక్షల మేరకు ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతోపాటు దాతల సాయంతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బండి సంజయ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షులు బండి సంతోష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే.నేను ఈరోజు ఈస్థాయికి వచ్చానంటే మీడియా సహకారమే కారణం. ప్రజల కోసం తాను చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంవల్లనే నాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు వచ్చింది. మీడియా సహకారం లేకపోతే కరీంనగర్ కే




పరిమితమయ్యేవాడిని. గత ఐదేళ్లలో బీజేపీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. మీడియా యాజమాన్యాలు తొలుత బీజేపీ ఉద్యమాలకు విస్తృత ప్రచారం కల్పించినప్పటికీ, తీరా ఎన్నికల సమయం వచ్చేటప్పటికీ కాంగ్రెస్ కు ప్రాధాన్యతనివ్వడంతో ఆ పార్టీయే అధికారంలోకి రాగలిగింది. ఏ ఉద్యమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయకపోయినా కాంగ్రెస్ కు అధికారం లభించడంతో ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. గత 17 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్లయింది. జర్నలిస్టుల జీవితాలు కూడా దుర్భరంగా మారాయి.హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. డబుల్ బెడ్రూం ఇండ్లు కలగానే మారాయి. ఇటీవల కాలంలో యూట్యూబ్ ముసుగులో జర్నలిజం అనుభవం లేని జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోంది. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇస్తున్నా. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్ర దంగా జీవించేలా చర్యలు తీసుకుంటాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ ఏడాది కచ్చితంగా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. ఈ విషయంలో మొండి పట్టుదలతో ఉన్నా. అంతేగాకుండా కరీంనగర్ పార్లమెంట్ అభివృ ద్ధి కోసం అహర్నిశలు క్రుషి చేస్తా. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున ఉపాధి హామీలిచ్చాను. సీఎస్సార్ ఫండ్స్ కింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన. అయినా కొందరు కావాలని కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా కూడా తేలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. జనం వాటిని నమ్మే పరిస్థితి లేదు. అట్లాగే ఈ జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు చేయించిన. సైనిక్ స్కూలు ఏర్పాటు కోసం క్రుషి చేస్తున్నా. ప్రెస్ క్లబ్ కు ఇంకా సాయం చేస్తా: బండి సంజయ్, వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మరో రూ.10 లక్షల సాయం అందించాలని కోరుతూ ప్రెస్ క్లబ్ నిర్వాహకులు బండి సంజయ్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పనిసరిగా తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో తాను ముందుంటానని ఉద్ఘాటించారు.

# సాకర్ స్టార్ మెస్సీ నుంచి మోహన్ లాల్ కు అపురూపమైన కానుక




ప్రముఖ నటుడు మోహన్ లాల్ తన అభిమాన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సీ నుంచి ప్రత్యేక కానుక అందుకున్నారు. మెస్సీ సంతకం చేసిన జెర్సీని అందుకున్నట్లు 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని మోహన్ లాల్ తెలిపారు. "ఇలాంటి మధుర క్షణాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. వీటిని నేను ఆస్వాదిస్తున్నా. జెర్సీపై మెస్సీ నా పేరును రాసి పంపారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఆనందంతో నిండిపోయింది. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది ఎంతో ప్రత్యేకం. నా స్నేహితులు రాజీవ్, రాజేశ్ వల్లే ఇది సాధ్యమైంది. వారికి నా ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు.

# సముద్రంతో నీల్ 'డ్రాగన్'.. డేంజరస్ ఎలివేషన్స్!



కెజీఎఫ్, సలార్ లాంటి మాస్ మాసివ్ యాక్షన్ ఫిల్మ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఇప్పుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి రూపొందిస్తున్న 'డ్రాగన్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన ఓ ఫొటో ఈ అంచనాలను మరింత పెంచేసింది. సముద్ర తీరంలో ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ చర్చిస్తున్న స్టిల్ ఒకటే సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. ఇక ఆ ఫొటో వెనుక ఉన్న మూడ్, మిస్టరీ... అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఫొటో చూస్తే ఖచ్చితంగా ఇదేదో సీన్ ప్రిపరేషన్ అయ్యే క్షణం అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా, సముద్రం అద్దంగా నిలిచేలా బీచ్‌పై మాస్ డైరెక్టర్ నీల్ ఎన్టీఆర్ ఇద్దరూ మాట్లాడుకుంటున్నా స్టిల్లో... ఏదో బలమైన సన్నివేశాన్ని సూచిస్తుంది. ఫ్యాన్స్ మాత్రం ఇది ఓ కీలక యాక్షన్ సీన్ కంటే ముందు ప్లానింగ్ కావచ్చని చెబుతున్నారు. నీల్ సినిమాల్లో సముద్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది.'సముద్రం అంటే డైరెక్టర్ నీల్ కు చాలా ఫాంటసీ అని %ఖ+ఖీ% లోనే చూపించాడు.. హీరో ఎలివేషన్స్ ను అందులో సముద్రంతో పోల్చడం బాగా హైలెట్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ డ్రాగన్ లో కూడా ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇదంతా చూస్తుంటే.. ప్రశాంత్ నీల్ సముద్రాన్ని ఎలివేషన్ వెపన్ గా ఉపయోగించడంలో మాస్టర్ అనిపించుకుంటున్నారు.ఇప్పుడు మంగళూరులో ఓ భారీ పోర్ట్ సెట్‌ను ఈ సినిమా కోసం సిద్ధం చేసినట్లు సమాచారం. అంటే సముద్రాన్ని కేవలం బ్యాక్ డ్రాప్‌గానే కాకుండా, కథలో కీలక అంశంగా చూపించే ఛాన్స్ ఉంది. కంటే డేంజరస్ ఎలివేషన్స్ ఇచ్చేలా ఉన్నట్లు అర్థమవుతుంది. కథలో వాస్తవతను మిక్స్ చేస్తూ విజువల్‌గా విభిన్న అనుభూతిని అందించడంలో ఆయనకు సాటి లేరు. ఇక ఎన్టీఆర్ హీరోగా నటిస్తుండటం.. ఆయన యాక్షన్ ప్రెజెన్స్.. ఎమోషనల్ డెప్త్ కలిగిన కథతో మిక్స్ చేస్తే.. డ్రాగన్ భారీ స్థాయిలో పేలే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. మ్యూజిక్‌కు కెజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ పని చేస్తున్నారు. ఈ సినిమా 2026 సమ్మర్‌లో పాన్ ఇండియా విడుదల కానుంది. ఇందులో రుక్మిణి వసంత కథానాయికగా నటించనుండగా, తెలుగు సినిమా చరిత్రలో మరిచిపోలేని యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఆలోచనతో టీమ్ పని చేస్తోంది.

# అందుకే హిట్3 చేశా



%కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ప్రస్తుతం టాలీవుడ్ లోకి ఎంటరై ఇక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. హిట్3 సినిమాతో శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానుంది. నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించింది. %హిట్ యూనివర్స్ లో భాగంగా శైలేష్ కొలను ఇప్పటికే రెండు సినిమాలు తీసి ఆ రెండు సినిమాలతో మంచి హిట్స్ అందుకున్నాడు. ఇప్పుడు మూడో సినిమాను నాని హీరోగా చేస్తున్నాడు. ఆ సినిమాలో శ్రీనిధి శెట్టి నానికి జోడీగా కనిపించనుంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొనగా హిట్3 మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రమోషన్స్ లో భాగంగా శ్రీనిధి శెట్టి పలు ఇంటర్వ్యూల్లో పాల్గొని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తోంది. ఈ సందర్భంగా అసలు తాను హిట్3 సినిమా చేయడానికి గల కారణాన్ని తెలిపింది. హిట్3 స్క్రిప్ట్ తన వద్దకు వెళ్లగానే అస్సలు ఏ మాత్రం ఆలోచించకుండా ఓకే చేశానని, నాని అంటే ఓ బ్రాండ్ అని, ఆయన సినిమాల్లో నటించే ఛాన్స్ వచ్చినప్పుడు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా వెంటనే ఒప్పుకోవాలని నానికి నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్స్ ఇచ్చింది శ్రీనిధి.హిట్3లో శ్రీనిధి, నాని భార్య పాత్రలో కనిపించనుంది. అయితే ఇప్పటివరకు తన పాత్రకు సంబంధించిన వివరాలేమీ పెద్దగా బయటకు రాలేదని, సినిమాలో తనది ఎంతో స్ట్రాంగ్ క్యారెక్టర్ అని, ఈ సినిమా చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని శ్రీనిధి శెట్టి తెలిపింది. అర్జున్ సర్కార్ గా నాని తన కెరీర్లోనే మొదటిసారి పోలీస్ గా కనిపించనున్నాడు.ఆల్రెడీ హిట్3 పై మంచి బజ్ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఓవర్సీస్ లో హిట్3 ప్రీ సేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా, టికెట్లు బాగా అమ్ముడయ్యాయి. ఒక్క రోజులోనే హిట్3 75 వేల డాలర్లు కలెక్ట్ చేయడం చూస్తుంటే సినిమా తక్కువ టైమ్ లోనే వన్ మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరడం ఖాయమనిపిస్తోంది. ఇప్పటికే నాని ఖాతాలో ఎన్నో వన్ మిలియన్ డాలర్ సినిమాలున్న విషయం తెలిసిందే. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో వరుస హిట్లు అందుకున్న నాని ఈ సినిమాతో కూడా హిట్ అందుకుని తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేస్తాడేమో చూడాలి.

# రామాయణం: ఎట్టకేలకు రావణుడి ఎంట్రీ



భారతీయ పురాణేతిహాసం రామాయణం కథతో తెరకెక్కించిన ఆదిపురుష్‌డిజాస్టర్ అయ్యాక, మళ్లీ అదే కథతో సినిమా తీస్తూ నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు నితీష్ తివారీ. దంగల్ లాంటి ఇండస్ట్రీ సెన్సేషనల్ హిట్ ని ఇచ్చిన నితీష్ ఇలాంటి ప్రయత్నం చేస్తుండడం, అతడితో రణబీర్ కపూర్ లాంటి స్టార్ కలవడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలేర్పడ్డాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తుండగా, సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తోంది. ఇందులో దిగ్గజ తారలు కీలక పాత్రల్లో నటిస్తుండడంతో సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. అయితే రామాయణంలో అత్యంత కీలక పాత్ర అయిన రావణాసురుడిగా కేజీఎఫ్ స్టార్ యష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. చాలా కాలంగా ప్రధాన విలన్ రావణాసురుడి పాత్రపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని ప్రచారం సాగుతున్నా, అందులో ఎలాంటి నిజం లేదని తాజాగా స్పష్టత వచ్చింది. కేజీఎఫ్ యష్ పై ప్రారంభంలో కేవలం ఫోటోషూట్ మాత్రమే చేసారు. ఆ తర్వాత అతడు ఎలాంటి సన్నివేశాల్లోను నటించలేదు. ఎట్టకేలకు యష్ చిత్రబృందంతో చేరబోతున్నారని తెలుస్తోంది. మరో వారంలో ముంబైలో రామాయణం పార్ట్ 1 షూటింగ్‌లో యష్ పాల్గొనబోతున్నాడు. రావణుడి పాత్రపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు. ఈ పౌరాణిక ఇతిహాసంతో తన ప్రయాణానికి శుభారంభం కోసం యష్ మొదట ఉజ్జయినిలోని శ్రీ మహాకాళేశ్వర్ ఆలయాన్ని సందర్శించి దైవిక ఆశీర్వాదం పొందుతాడని తెలుస్తోంది. ఏదైనా కొత్త సినిమా షూటింగ్ ప్రారంభిస్తుంటే యష్ కచ్చితంగా దేవాలయాలను సందర్శిస్తాడు. రావణాసురుడు మహాదేవ్ భక్తుడు కాబట్టి యష్ తప్పనిసరిగా ఆలయాన్ని సందర్శించి దైవం ఆశీస్సులు తీసుకుంటాడు. ఈ సినిమా కోసం ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ నమిత్ మల్హోత్రాతో కలిసి యష్ మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ భారీ పెట్టుబడులు పెడుతోంది. యష్ ఈ ఫ్రాంచైజీకి సహనిర్మాతగా కొనసాగుతున్నారు. ఎట్టకేలకు ఏప్రిల్ చివరి నుండి తన సన్నివేశాల చిత్రీకరణను ప్రారంభించనున్నాడు. మరోవైపు యష్ నటించిన టాక్సిక్ 19 మార్చి 2026న విడుదలవుతుందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. కన్నడం, ఇంగ్లీష్ లో తెరకెక్కించిన ఈ సినిమాని దక్షిణాది అన్ని భాషలు సహా హిందీలోను అత్యంత భారీగా విడుదల చేయనున్నారు. ఎమోషనల్ కంటెంట్ తో సినిమాలు అందించే అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది అందరినీ నవ్వించే సినిమా

**: సంపూర్ణేష్ బాబు**




సంపూర్ణేష్‌బాబు హీరోగా నటించిన 'సోదరా' సినిమా విడుదలకు సిద్ధమైంది. మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ టీం మీడియాతో ముచ్చటించింది. సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ.. 'సోదరా' సినిమా అందరినీ నవ్విస్తుందని చెప్పాడు. ఇది కుటుంబంలోని అన్నదమ్ముల కథ అని, ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఏడిపిస్తుందని కూడా చెప్పారు. సినిమా చూస్తుంటే నిజ జీవితంలో జరిగిన ఘటనలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నాడు. ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎంత ఉంటుందో, ఎమోషన్ కూడా అంతే ఉంటుందని సంపూ తెలిపాడు. ఫ్యామిలీ మొత్తం ఎంచక్కా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని వివరించాడు. 'ఎ' సినిమాలో ఉపేంద్ర లాంటి పాత్ర చేయాలని ఉందని సంపూర్ణేష్ చెప్పుకొచ్చాడు. ఈ మూవీలో నటిస్తున్న మరో నటుడు సంజోష్ మాట్లాడుతూ.. సంపూర్ణేష్‌తో కలిసి బ్రదర్‌లా నటించడం చాలా సంతోషంగా ఉందన్నాడు. అన్నదమ్ముల మధ్య తలెత్తే మనస్పర్థలను ఈ సినిమా ఎత్తి చూపిస్తుందని పేర్కొన్నాడు.

# చంపేస్తామని హీరోకి బెదిరింపులు...!



బాలీవుడ్ సెలబ్రిటీలను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ భయపెడుతోంది. స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను పలు సార్లు బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు చంపేస్తామంటూ హెచ్చరించిన విషయం తెల్సిందే. ఒకసారి ఏకంగా సల్మాన్ ఖాన్‌పై కాల్పులకు తెగబడ్డారు. దాంతో ప్రస్తుతం సల్మాన్ ఖాన్‌కి ప్రభుత్వం హై సెక్యూరిటీని కల్పించింది. అంతే కాకుండా ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు సైతం బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ప్రమాదం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు బాలీవుడ్ యంగ్ హీరో అభినవ్ శుక్లా సైతం బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు ఎదుర్కొన్నాడు. సోషల్ మీడియా ద్వారా బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు అభినవ్ శుక్లాను హెచ్చరిస్తూ పోస్ట్ చేశాడు. బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి వచ్చిన బెదిరింపులను అభినవ్ శుక్లా సోషల్ మీడియా ద్వారా షేర్ చేశాడు. సదరు వ్యక్తి తనను తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకున్నాడు. అంతే కాకుండా అసిమ్‌ను గౌరవించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంటూ హెచ్చరించాడు. సదరు వ్యక్తి బెదిరింపులను సోషల్ మీడియా ద్వారా పోలీసు శాఖకు అభినవ్ తెలియజేశాడు. తన కుటుంబ సభ్యులకు సైతం ప్రమాదం పొంచి ఉందని అభినవ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన బెదిరింపులను ఆయన లైట్ తీసుకోకుండా పోలీసులకు సమాచారం అందించడం మంచిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656